

నేటి దినపత్రిక

# సూర్య

మంగళవారం
13 ఫిబ్రవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# బాలినేనికి టైం దగ్గర పడింది



నీ మాయ మాటలను ప్రజలకు నమ్మరు

ఎన్నికల కోసమే బాలినేని 'ఇళ్ల' డ్రామా

టెండర్లు పిలవలేదు, స్థలాలు ఎలా ఇస్తారు

చిత్తశుద్ధితో పని చేస్తే స్వాగతిస్తాం

అడ్డగోలుగా చేపడితే అడ్డుకుంటాం

ఇష్టమొచ్చినట్లు పట్టాల ప్రక్రియ చేపడితే జిల్లా యంత్రాంగానికి ఇబ్బందులే

ఎక్కడ చూసినా మా అభివృద్ధి ఆనవాళ్లే

ఐదేళ్ల పాలనలో నువ్వేమి చేశావో జనానికి సమాధానం చెప్పాలి

అరులకు పెన్షన్లు తొలగిస్తూ పైశాచిక ఆనందం

అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో బంకింగ్ హాం కెనాల్ బ్రిడ్జి పూర్తి చేస్తాం

టిడీపికి కొండంత బలం బీసీలు

'జయహో బీసీ' సదస్సులో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: నీ మాయ మాటలను ప్రజలకు నమ్మే పరిస్థితుల్లో లేరని, ఎన్నికల సమీపిస్తున్న వేళ ఇళ్ల పట్టాలంటూ కొత్త డ్రామాలను ప్రజలు నమ్మరని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. తెలుగుదేశం పార్టీకి కొండంత బలం బీసీలు, తెదేపా పాలనలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత, సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. నగరంలోని పిఏజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జయహో బీసీ సదస్సులో ముఖ్యఅతిథిగా దామచర్లతో పాటు జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీలు, నియోజకవర్గ పరిశీలకులు వినుకొండ సుబ్రహ్మణ్యం, ముఖ్య బీసీ నేతలు గ్రంథాలయం మాజీ ఛైర్మన్ సుబ్బారావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీను, నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, వెంకట్రావు, బలగాని వెంకటేశ్వర్లు, గేనం సుబ్బారావు, బీసీ నేతలు హాజరైయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో తెలుగుదేశం పార్టీకి మిగతా 3లో



# శాంతి భద్రతలను పరిరక్షిస్తాం

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

మహిళల భద్రతలో రాజీపడేది లేదు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం

నూతన ఎస్పీగా పి.పరమేశ్వరరెడ్డి బాధ్యతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన ఎస్పీ పి.పర మేశ్వరరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎప్పటి వరకు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహించగా సాధారణ బదిలీలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆ స్థానంలో పి.పరమేశ్వర రెడ్డి బాధ్య తలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీని ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) యస్.వి.శ్రీధర్ రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, అన్ని సబ్ డివిజనల్ డిఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పిం చిన రాష్ట్ర ప్రభుత్వానికి, డీజీపీకి కృతజ్ఞతలు తెలిపారు. శాంతి భద్రతల విషయంలో ఎటు వంటి రాజీ లేకుండా అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుం దని పేర్కొ న్నారు. దానితో పాటు మహిళల భద్రత ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని క్రైం తీరుపై లోతుగా చర్చించి, బెటర్ పోలీసింగ్ అందిం చేందుకు శాయశక్తులా కృషి చేస్తా మని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటా మని, నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. జిల్లా గురించి పూర్తి అవగాహన సాధించి అవసరాలకు అనుగుణంగా కార్యక్ర మాలను మిగతా 3లో

# 'మార్పు' ముగిసింది!!



ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి

ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థిగా బాలినేని శ్రీనివాసరెడ్డి

ఏడు నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిల నియామకం పూర్తి

కనిగిరి, ఎర్రగొండపాలెంలో కొత్తవారికి అవకాశం

సిట్టింగ్ ఎమ్మెల్యేలు మద్దిశెట్టి, బుర్రాకు సీట్లు లేనట్టే

ఆదిమూలపు, అన్నా, నాగార్జునరెడ్డికి స్థాన చలనం

దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ఎన్నికల రణక్షేత్రంలోకి వెళ్ళనున్న వైకాపా కొత్త ఇన్‌ఛార్జిలు

పర్చూరు ఇన్‌ఛార్జిగా యడం బాలాజీ నియామకం

సూర్యప్రతినిధి, ఒంగోలు

పార్లమెంట్ ఇన్‌చార్జిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా బాలినేని శ్రీనివాసరెడ్డి ఖరారుతో ఒంగోలు పార్లమెంట్‌లోని 7 నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల నియామకం పూర్తయింది. గత నెల రోజుల నుంచి ఎస్సీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల మార్పుతో ప్రారంభమైన ఈ ప్రక్రియ ఒంగోలు పార్లమెంటు పరిధిలో తీవ్రమైన చర్చలకు దారి తీసింది. ఒంగోలు పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉండగా మిగతా 3లో

## బాపట్ల పార్లమెంట్ తెదేపా అభ్యర్థిగా దగ్గుమల్ల ఖరారు



రేపల్లె, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ సభ్యులుగా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి దగ్గు మల్ల ప్రసాదరావుకు దాదాపుగా సీటు ఖరా రైంది. ఈ మేరకు తెలు గుదేశం పార్టీ కార్యాల యం నుంచి సమాచారం అందింది. ఉన్న తమైన ఉద్యోగాన్ని సమర్థవంతంగా నిర్వహించి బాపట్ల పార్లమెంట్ ప్రజానీకానికి తన సేవలను అందించాలని దృఢ సంకల్పంతో రాజకీయ అరంగ్రేటం చేసి ప్రజల గుండెల్లో నమ్మకమైన నాయకునిగా అతి తక్కువ కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. పర్చూరు నియోజకవర్గం చిన్నగంజాం మండలం చింత గుంపల గ్రామంలో అతి సామాన్యమైన కుటుంబంలో దగ్గుమల్ల లూక్, సుశీలమ్మ దంపతులకు జన్మించిన మిగతా 3లో



## చిరు వ్యాపారులకు చేదోడుగా డిజెఆర్ ట్రస్ట్ సభ్యులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడ్ల పక్కనే తోపుడు బండ్ల మీద చిరు వ్యాపారులు చేసుకునే వారికి దామచర్ల జనార్ధన్ కుటుంబ సభ్యులు, డీజేఆర్ ట్రస్ట్ సభ్యులు సుమారుగా 200 మందికి గొడుగులు సోమవారం పంపిణీ చేశారు. రాబోవు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని వ్యాపారాలు నష్టపోకుండా, అనారోగ్యాల బారిన పడకుండా ఉండటం కోసం ఎంతో ఉపయోగపడతాయని సభ్యులు తెలియజేశారు.



## పద్మశాలి కుల దైవం మార్కండేయ జయంతి వేడుకలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, ఆరుంబాక చేనేత సొసైటీ అధ్యక్షులు దివి రాంబాబు కార్యాలయం వద్ద ఆయన ఆదేశాలతో దివి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చెరుకుపల్లిలో సోమవారం మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కుల దైవం ఆయన మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి. ఆయన జయంతి సందర్భంగా గ్రామస్తులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విన్న కోటి రామారావు, పెనుమర్తి రత్తయ్య, కందుల రామ్మోహన్ రావు, వెంకట సుబ్బారావు, లక్ష్మణ్ నారాయణ, ఆకురాతి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామ వైసీపీ సర్పంచ్ భోగిరి ప్రసాద్, 200 మంది వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శ లు ముక్కామల సాంబశివరావు, గుడిపల్లి సాంబశివరావు, క్లస్టర్ ఇంఛార్జిలు చెన్నుపాటి కిషోర్, కావూరి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బండారు వెంకటేశ్వర్లు, చుక్కా పౌల్ రాజు, కేశవ గాంధీ, శివ,జాన్, రాగాల ప్రసాద్, మేనపాటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కోన రఘుపతి వైయస్ షర్మిల కు బహిరంగ క్షమాపణ చెప్పాలి: కాంగ్రెస్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఫిబ్రవరి 7న బాపట్ల జిల్లాకి వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు పర్యటన నేపథ్యంలో విచ్చేస్తే ఆమెపై చులకన పదజాలంతో ఎమ్మెల్యే కోన రఘుపతి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేసారు.కోన రఘుపతికి అసలు బాపట్లలో టికెట్ లేకపోతే టికెట్ ప్రకటించేలా కృషిచేసిన వ్యక్తి వైఎస్ షర్మిల రెడ్డి.ఇవన్నీ నీవు మర్చిపోయి షర్మిల రెడ్డి పై నీవు చేసిన వ్యాఖ్యలు సరికావని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కన్ను ఎర్ర చేస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు కాబట్టి నిన్ను వదిలేసాను అని ఎమ్మెల్యే కోన అన్నాడు, కాంగ్రెస్ పార్టీ నేతలమైన మేమంతా కాలర్ ఎగరేసుకొని బాపట్లలో తిరుగుతు న్నాము మమ్మల్ని దాటుకొని వెళ్ళాలి గుర్తుపెట్టుకో ఎమ్మెల్యే కోన రఘుపతి.మహిళలపై, దళితులపై, చిన్న చూపు చూస్తే నిన్న ఊరుకోము ఖబడ్దార్ రఘుపతి ఇదే నీకు చివరి హెచ్చరిక అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధోనెపూడి దేవరాజ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు పఠాన్ రాజేష్, శంకర్ రెడ్డి, బక్క రోశయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు దండు రేణుక, బన్నీ, ధోనెపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

### గడువులోపు అర్జీలు పరిష్కరించకపోతే అధికారులను బాధ్యులుగా చేసి

# క్రమశిక్షణ చర్యలు తీసుకుంటా: జిల్లా కలెక్టర్



బాపట్ల,మేజర్‌న్యూస్: స్పందన, జగనన్నకు చెబుదాంలో ప్రజల నుంచి వచ్చే అర్జీలపట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. భూముల సర్వే సమస్యలపైనే అర్జీలు స్పందనలో అధికంగా నమోదవుతున్నాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. క్షేత్రస్థాయిలో సర్వేయర్లు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. భూముల సర్వేపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సర్వేశాఖలోని అధికారులు తమ పని తీరు మార్చుకోవాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాల న్నా రు. జగనన్నకు చెబుదాం కార్యక్రమ ంలో వచ్చిన అర్జీలు గడువు తీరినప్పటికీ పరిష్కరించకపోతే సంబంధితశాఖ అధికారులను బాధ్యులుగా చేయాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం విద్యుత్ శాఖలో రెండు, వైద్య ఆరోగ్య శాఖలో ఒకటి, పంచాయతీలో ఒకటి, జల వన రుల శాఖలో ఒకటి, ఆర్డబ్ల్యూఎస్ లో ఒకటి, మెప్మాలో ఒకటి పెండింగ్ లో ఉండడంపై అధికారులను నిలదీశారు. గడువు తీరిన అర్జీలు పెండింగ్ లో ఉండరాదని స్పష్టం చేశారు.కుల గణన ప్రక్రియ జిల్లాలో వేగంగా చేపట్టాలని కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. పౌర హక్కుల దినం అన్ని ప్రాంతాలలో నిర్వహించాలన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడలలో బాపట్ల జిల్లా జట్లు ఫైనల్స్ కు చేరడం అభినందనీయమన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలు పూర్తిచేసిన గ్రామ సచి వాలయాల భవనాలు త్వరగా ప్రారంభించాలన్నారు. గ్రామదర్శినిలో గుర్తిం చిన పనులకు సత్వరమే అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. వా టికి మినరల్ ఫండ్ నుంచి నిధులు కేటా యిస్తామని, ఆ పనులు త్వరగా పూ ర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ, అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## జగన్ ఎన్నికలవేళ డీఎస్సీ పేరుతో మరో మోసానికి సిద్ధం: మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయ ంలో డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేయటానికి జగన్మోహన్ రెడ్డి సిద్ధం అయ్యారని మండల టిడిపి అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ తో పాటు మెగా డీఎస్సీ నిర్వహిస్తానని ఎన్నికలకు ముందు జగన్ చెప్పారని ఆయన అన్నారు. 23 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పిన ఆయన నాలుగున్నర సంవత్సరాలుగా పట్టించుకోకుండా యువతను నిరుద్యోగులను మోసం చేసి ఇప్పుడు నిద్ర లేచారు అని ఆయన అన్నారు. మధ్యలో ఒకసారి 18 వేల పోస్టులు అని చెప్పి, మరోసారి 8 వేలు పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని మాట మార్చి, ఇప్పుడు 6100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం, ఇదేనా మీరు గొప్పగా చెప్పిన మెగా డీఎస్సీ అని రామకృష్ణ ప్రశ్నించారు. నాలుగున్నర సంవత్సరాల గా నిరుద్యోగు లను, యువతను గాలికి వదిలేసి ఇప్పుడు ఓట్లు కోసం వెళితే యువత నిలదీస్తుందన్న భయం తో హడావుడిగా 6100 పోస్టులతో మోస మోసపూరితమైన డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు అని ఆయన అన్నారు. మీరు చేస్తున్న మోసాలను యువత గమనిస్తుందని మీకు ఓటేసి పరిస్థితిలో యువత లేదని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ 2024లో అధికారం లోకి రాగానే నిరుద్యోగ భృతి కింద ఉద్యోగం వచ్చేవరకు నెలకి 3000 రూపాయలు నిరుద్యోగులను ఇచ్చి, ఉద్యో గాలు కల్పించి పూర్తిస్థాయిలో యువతను ఆదుకుంటామని ఆయన తెలిపారు.

## చిరస్మరణీయులు డాక్టర్ యార్లగడ్డ శ్రీ కృష్ణమూర్తి: పిసి సాయిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ యార్లగడ్డ శ్రీ కృష్ణమూర్తి 6వ వర్ధంతి సందర్భంగా సోమవారం టౌన్ హాల్ లో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సం దర్భంగా బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయి బాబు మాట్లాడుతూవిద్య,వైద్య రంగాలలో బాపట్లకు విశే షమైన సేవలందించిన డాక్టర్ వై యస్ కృష్ణమూర్తి చిరస్మరణీయులు. బాపట్ల విద్యా కేంద్రంగా భాసిల్లడానికి కృషి చేసిన వారిలో ఆయన అగ్రగన్యులు. బాపట్లలో ఉన్నత విద్య అందుబాటులోకి రావడానికి డాక్టర్ వైఎస్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆయన బాపట్లను విద్యా పరంగా ఎంతో అభివృద్ధి చేశారు. ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి ఆయన అహర్నిశలు పాటుపడ్డారు. దానిని సమున్నత స్థాయిలో నిలబెట్టారు. వైద్యుడిగా నాలుగు దశాబ్దాల పాటు బాపట్ల ప్రజలకు గణనీయమైన సేవలందించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ బి శరత్ బోస్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాల్యాద్రి, అధ్యా పకులు, విద్యార్థులు,న్యూస్‌పేపర్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అనగాని సమక్షంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆరంబాక పంచాయతీ వైసిపి వార్డు నెంబర్ పూల సాంబయ్య మరో 20 మంది కాపు సామాజిక వర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, మొహమాటం రాధాకృష్ణ మూర్తి ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. చేరిన వారు వేణు గోపాలస్వామి గుడి చైర్మన్ రావూరి వెంకటేశ్వరరావు, వేణు గోపాలస్వామి గుడి వైస్ చైర్మన్ మొహమాటం మారుతీ, వసుంధ్ర, వెంకట నాగ సాయి, పూల శ్రీకాంత్, పూల వెంకట హరి, పూల నాగరాజు, పూల గోపినాథ్, పూల ఆధాయ్య, మోహన్, పూల వెంకటరావులును తెలుగుదేశం పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే అనగాని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈ ఊరి దుర్గాప్రసాద్, గాదే సాంబశివరావు, వేము మోహన్ బాబు, సోమయ్య, సొంటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు తెగులుతో రైతుల గుండెల్లో గుబులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణా పశ్చిమ డెల్టా ఆయకట్టు ప్రాంతంలో రబీలో సాగుచేసిన అపరాల పైరు కు పల్లాకు తెగులు సోకటంతో మాగాణి భూమి రైతుల గుండెల్లో గుబులు ఏర్పడింది.ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడు తూ ఖరీఫ్ లో సాగుచేసిన వరి పైరు తుఫానుల కారణంగా నేలమట్టమై పంట పూర్తిగా చేతికి అంది రాలేదని ఆవే దన వ్యక్తపరిచారు.ప్రభుత్వం పంట నష్టపరిహారం అందిస్తారని ఆశతో ఎదురు చూస్తుంటే,రెండు నెలలు గడిచినా తుఫాను నష్టపరిహారం నేటి వరకు అందలేదని,తుఫానుకు తడిచిన ధాన్యాన్ని,ప్రభుత్వం ఆర్బికేల ద్వారా కొనుగోలు చేస్తామని మాటల వరకే పరిమితమయ్యారన్నారు.బయట దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవాలంటే శల్య పరీక్షలు పెడుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చెశారు.కష్ట, నష్టాలకు ఓర్చి బయట వ్యక్తులు వద్ద అప్పు,సోప్పుచేసి అపరాల పైరు సాగు చేసి,ప్రతివారం పురుగుమందులు పిచికారి చేస్తున్న మినుము పైరుకు పల్లాకు తెగులు సొకటంతో ఏమి పాలు పోవడం లేదని రైతులు నిస్సహాయతను వ్యక్తపరిచారు. ఏది ఏమైనా ఖరీఫ్,రబి లో సాగు చేసిన రెండు పైర్లు రైతుకు నష్టాన్ని మిగిల్చాయని పలు రైతులు ఆవేదన వ్యక్తపరిచారు.రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## భట్టిప్రోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా కాసుల శ్రీనివా సరావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేప ట్టారు. 2015 వ బ్యాచ్ కు చెందిన శ్రీనివాసరావు చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో పలు స్టేషన్లలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి,ఎన్నికల బదిలీల లో భాగంగా భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై అంబటి చంద్రశేఖర్ ప్రకాశం జిల్లా మేదరమెట్ల ఎస్సైగా బదిలీపై వెళ్లారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్పీ వారి ఆదేశాల మేర ఇక్కడకు రావడం జరిగింద న్నారు.మండల పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన, చట్టపరంగా చర్యలు చేపడ తామన్నారు.మండల పరిధిలో కోడి పందాలు,పేకాట స్థావరాలు నిర్వహించే వారిని ఉపేక్షించమన్నారు.







# బాలినేనికి టైం దగ్గర పడింది

**మొదటి పేజీ తరువాయి** బీసీలు కొండంత అండ అన్నారు. టిడిపిలోనే బిసీల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో బిసీలంతా టిడిపికి అండగా నిలిచి గెలుపుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వైసీపి నీచ రాజకీయాలు చేస్తుందన్నారు. ఎన్నికల కోసం ఒంగోలులో ఇళ్ల పట్టాల డ్రామాకు తెర లేపారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ త్వరలో ఎన్నికల కోడ్ వస్తున్న తరుణంలో హడాహుడిగా ఇళ్ల పట్టాలు పంపిణీ అంటూ ఎమ్మెల్యే బాలినేని ప్రజలకు మాయ మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు కూడా బాలినేని మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే తాము స్వాగతిస్తాం, అలా కాకుండా ఎన్నికల కోసం నిబంధనలు తుంగలో తొక్కి ప్రభుత్వ యంత్రాంగం ఇష్టమెచ్చినట్లు వ్యవహిస్తూ, రానున్న రోజులు ఇబ్బందులు తప్పవని బాలినేని హెచ్చరించారు. ఇళ్ల పట్టాలను టిడిపి అడ్డుకుంటుందని పదే పదే బాలినేని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అందులో వాస్తవం లేదనేది ప్రజలందరికి తెలుసు అన్నారు. మా ఇళ్లను ముట్టడిస్తే, లక్ష మంది మీ ఇళ్లను కూడా ముట్టడిస్తామని దామచర్ల హెచ్చరించారు. పేదల కోసం రాజకీయాలు చేయాలి తప్పా స్వార్ధ రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు. బాలినేని టైం దగ్గర పడింది, ప్రజలే ఓటు రూపంలో బుద్ధి చెప్పడం ఖాయ మని హెచ్చరించారు. ఈ ఐదేళ్లల్లో ఒంగోలుకు, ప్రజలకు ఏమి చేశారో చెప్పి జనంలోకి వెళ్లాలని దామచర్ల సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీసీ ముఖ్య నేతలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు సంసిద్ధం కావాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాబోవు సార్వత్రిక ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా స్వేచ్ఛగా సజావుగా నిర్వహించేందుకు సంసిద్ధం కావడంతో పాటు నోటిఫికేషన్‌కు ముందు తరువాత చేపట్టాల్సిన విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని స్పందన హాలు నుండి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, వీడియో కన్ఫెరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, డిఈఈలు, ఏఈలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమావేశమై రాబోవు సార్వత్రిక ఎన్నికల సంసిద్ధత, జిల్లాలో అమలు జరుగుచున్న హౌసింగ్ ప్రోగ్రాం, పేదలకు మంజూరు చేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ, డైరీ యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా స్వేచ్ఛగా సజావుగా నిర్వహించేందుకు సంసిద్ధం కావడంతో పాటు నోటిఫికేషన్‌కు ముందు, తరువాత చేపట్టాల్సిన విధుల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలన్నారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి జాలి రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి పేరయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి వసుంధర, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓ, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ అభివృద్ధి చేశాడో బాలినేని చూపించాలి

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి చేశాడో ఎమ్మెల్యే బాలినేని చూపించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈదా మాట్లాడారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ డిపార్ట్మెంట్ అధ్యక్షులుగా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త ప్రముఖ లాయరు సయ్యద్ జావేద్ అన్వర్‌ని నియమించడం పట్ల ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని మైనారిటీలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా మైనార్టీ డిపార్ట్మెంట్‌ని అభివృద్ధి చేయాలన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో మైనార్టీలు అందరు కూడా కాంగ్రెస్ పార్టీకి తోడుగా నిలవాల న్నారు. ప్రతిరోజు ఒంగోలుకి మంచినీరు ఇస్తానన్న మీ వాగ్దానం ఏమైందో బాలినేని చెప్పాలన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో రూరల్ మండలాల్లో రోడ్ల పరిస్థితి చూస్తే మరి అధ్వానంగా ఉందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో ఓడిపోతున్నాననే ఆవేదనతోటి ప్రజలు, మీడియాని నీ వైపుకి ఫోకస్ చేసుకునేటువంటి దానిలో భాగంగానే ఈ కార్యక్రమాలు చేస్తున్నావే తప్పితే చిత్తశుద్ధితోటి ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి చేయాలనే ఆలోచన లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జావేద్ అన్వర్, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, జిల్లా ఉపాధ్యక్షులు పఠాన్ కరిముల్లా ఖాన్, ఒంగోలు మండలపార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, మండల అధ్యక్షులు ధర్నాసి సుబ్బారావు, షేక్ నజీరుద్దీన్, ఎస్కే ఇస్మాయిల్, వరప్రసాద్, ఉంగరాల శ్రీను ,జాకోబు నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను మాలజాతి అడ్డుకోవాలి

### మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు భిల్లా చెన్నయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 7, 8, 9 సుప్రీంకోర్టులో ఎ,బి,సి,డిల వర్గీకరణ చేయాలని జరిగిన ఆర్గుమెంట్లో మా సోదరులు, మాదిగల తరపున లాయర్లకు 2 1/2 రాంకులు కేటాయించి మాలల తరుపున లాయర్లకు అరపూట కేటాయించడం రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య అన్నారు. సోమవారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు మక్కెన థామస్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిల్లా చెన్నయ్య మాట్లాడారు. ఆర్టికల్ 341 అంటే యస్.సి, యస్.టిలకు ఆర్థికంగా, సామాజికంగా, సమాజంలో అన్ని కులాలతోటి యస్.సి, యస్.టి కులాలు సమానం కావాలని దీనిని వర్గీకరణ చేయడానికి లేదని 2004 సం.లో అపుడు ఉన్న టిడిపి గవర్నమెంట్ మీద సుప్రీంకోర్టు 5 బెంచెస్ వర్గీకరణ చెల్లదు అని తీర్పు ఇవ్వడం జరిగిందని వివరించారు. సుప్రీంకోర్టులో మొన్న జరిగిన పంజాబ్ రాష్ట్రంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో అనుకూలంగా చేయమని యం.ఆర్.పి.ఎస్ తరుపున వాదన చేశారు. కనుక మాలల తరపున లాయర్లు 341 ఆర్టికల్ ప్రకారం వర్గీకరణ చేయకూడదు అని వాదనను బలంగా వినిపించారు. అదే విధంగా రేపు రాబోవు ఎన్నికలలో బిజెపిని కూడా అదే విధంగా మాలల ఐక్యతతో ఓడిస్తామని హెచ్చరిస్తున్నాము. ఏ పార్టీ అయినా మాలలకు వ్యతిరేకంగా చేస్తే మాలలు వారికి బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నామన్నారు. మాలల ఐఎయస్, ఐపియస్, గ్రూప్-1, ఉద్యోగస్తులు మాల యం.పిలు, యం.ఎల్.ఎలు, యం.ఎల్.సి మంత్రులు ఇప్పటికైనా కలిసిరావాలని మాలమహానాడు తరుపున రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య గారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేడికొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకట్రావు, వెలిగొండయ్యలు పాల్గొన్నారు.

## కాటమరాజు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: కాటమరాజు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి, కాటమరాజు కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెయ్యాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఛైర్మన్ బొట్లా రామారావు యాదవ్ కోరారు. సోమవారం మీడియా ద్వారా పలు విషయాలు మాట్లాడారు. కాటమరాజు దక్షిణ భారతదేశంలోని తెలుగు సీమలో మహా పరాక్రమవంతుడుగా పశు పోషకులకు ఆరాధ్య దైవంగా కాటమరాజు 12 శతాబ్దంలో దాత నామ సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పంచమి గురువారం (ఆంగ్ల సంవత్సర ప్రకారం 1217 ఫిబ్రవరి 12వ తేదిన పెద్దిరాజు పెద్దమ్మ దంపతులకు జన్మించారు. భగవాన్ శ్రీకృష్ణుడు 23వ తరం వారు మహా పరాక్రమవంతుడైన కాటమరాజు కు నెల్లూరు సీమ ప్రభువు గా ఉన్న మనుమసిద్దికి మధ్య 1282లో ఎర్రగడ్డ పాడు పంచ లింగాల కొండ వద్ద గోసంగి, బీరినీడు, బొల్లావులుతో సహా అనేకమంది యుద్ధ వీరులు వీర మరణం పొందారు. చివరికి కాటమరాజు మనుమసిద్దిని సంహరించాడు. పశుపోషణ కోసం యుద్ధం జరగటం, యుద్ధంలో సైన్యం వీర మరణం పొందటంతో యుద్ధంలో ఆవులు ఎద్దులు, కోడె దూడలు పాల్గొనటం ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేదనే చెప్పాలి. 1282లో జరిగిన యుద్ధంలో సైన్యం వీర మరణం పొందిన తర్వాత సైన్యం తక్కువ కావడంతో యుద్ధ రంగంలో ఆవులు ఎద్దులు కోడె దూడలు ప్రవేశపెట్టి యుద్ధంలో విజయం సాధించి చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షీప్ ఫెడరేషన్ ఛైర్మన్ ప్రకాశ్ యాదవ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. బేబీ రాణి, ఐ ఎస్ డి పి ఇడి వెంకట్రామిరెడ్డి, డా. భరత్ పాల్గొన్నారు.

## 'మార్పు' ముగిసింది!!

**మొదటి పేజీ తరువాయి** ఒక్క బాలినేనికే సిట్టింగ్ స్థానం నుంచి అవకాశం కల్పించారు. మిగిలిన అన్నిచోట్ల మార్పులు చేసింది వైకాపా అధిష్టానం. దర్శి కనిగిరి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నా మద్దిశెట్టి వేణుగోపాల్, బుర్రా మధుసూదన్‌లను కాదని మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కనిగిరిలో దద్దాల నారాయణయాదవ్‌ను రంగం లోకి దించింది. గిద్దలూరు మార్కాపురం నియోజకవర్గాల్లో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు వర్గపోరు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తరుణంలో నష్ట నివారణ చర్యలో భాగంగా తొలుత కొత్త వ్యక్తులను నియమించేందుకు పరిశీలన చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో అక్కడ ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలను నియోజకవర్గాలు మార్చి ఇన్‌ఛార్జిలుగా నియమించారు. ఎర్రగొండపాలెం తాడిపత్రిని నియమించి అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి సురేష్‌కు కొండపి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు.

**బాలినేని ఆటలకు చెక్**

ఒంగోలు పార్లమెంట్ పరిధిలో కీలకంగా ఉన్న ఒంగోలు నియోజకవర్గంలో నుంచి ఎవర్ని ఇన్‌ఛార్జిగా ప్రకటిస్తారనే దానిపై డ్రామా కొనసాగింది. గత నెల రోజుల నుంచి బాలినేని అధిష్టానంతో ముభావంగా ఉండటం చర్చకు దారి తీసింది. ఒంగోలు పార్లమెంట్లో పెత్తనం కోసం ప్రయత్నాలకు అధిష్టానం అనుకున్న మేర సహకారం అందించకపోవడం బాలినేని ఆటలకు ప్రధాన కారణంగా మారింది. దీంతో ఇళ్ల స్థలాలు ఇస్తేనే పోటీ చేస్తానని కొన్నిసార్లు, సీఎం అపాయింట్మెంట్ దొరకలేదని అలిగి మరోసారి, చెవిరెడ్డితో విభేదం ఇలా ప్రతి అంశంలోను బాలినేని తన పైచేయిని సాధించేందుకు ప్రయత్నాలు చేశారు. వీటన్నింటికీ ఫుల్‌స్టాప్ పెట్టేలా ఒంగోలు ఇన్‌ఛార్జిగా బాలినేనిని ఖరారు చేయడంతో ఒంగోలు పార్లమెంట్ పరిధిలో వైకాపా అధిష్టానం చేపట్టిన మార్పు ప్రక్రియ ముగిసింది. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని పర్చూరు నియోజకవర్గం వైకాపా ఇన్‌ఛార్జిగా యడం బాలాజీని నియమించనున్నారు.

## బాపట్ల పార్లమెంట్ తెదేపా అభ్యర్థిగా దగ్గుమల్ల ఖరారు

**మొదటి పేజీ తరువాయి** ప్రసాదరావు ప్రాథమిక విద్య జాండ్రపేటలోని బివిబిఎన్ హైస్కూల్‌లో పూర్తి చేసుకుని చీరాలలోని వీఆర్ఎస్ వైఎన్ఆర్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. పట్టుదల ఉంటే కానిది లేదు అన్నట్టు తనకు ఎదురైన ఎన్నో అవమానాలను అవరోధాలను తట్టుకొని అత్యంత ఇష్టమైన సివిల్స్‌కు కష్టపడి చదివి ఇండియన్ రైల్వే సర్వీస్‌లో ఉద్యోగాన్ని సంపాదించారు. అనతి కాలంలోనే ప్రభుత్వ విధుల్లో క్రమశిక్షణ నీతి నిజాయితీ ఉన్నతమైన విలువలతో ఎనలేని సేవలు చేసి మంచి పేరు సంపాదించారు. ఉద్యోగంతో పాటు ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో మందికి మార్గదర్శిగా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఎదిగే కొద్ది ఒదిగి ఉండటం ఆయనకు పుట్టుకతో వచ్చిన నైజం. ఆయన ఆలోచనలు ఎప్పుడూ ఎంతో కొంత సమాజానికి ఉపయోగపడాలని నిరంతరం తపిస్తూ వంద మందికైనా ఉపాధి కల్పించాలని దృఢ సంకల్పంతో అలా అనుకొని రాదే నిర్మాణ సంస్థ ఏర్పాటుచేసి ప్రస్తుతం వేల మందికి ఉపాధినిస్తూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నారు. ప్రజలకు ఇంకా ఏదోచేయాలని తపనతో ఆయన మార్గాన్ని ప్రజల కోసం ప్రజా జీవితానికి అంకితం చేయాలని స్నేహితుల కోరికమేరకు రానున్న ఎన్నికలలో బాపట్ల పార్లమెంట్ సభ్యులుగా తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగుతున్నారు. ప్రస్తుత దిగజారిన ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పరిరక్షించేందుకు ఆయన తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలు ఆకాశం ఎత్తుకు తీసుకెళ్లిన అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి అభివృద్ధికి బాట వేసిన చంద్రబాబు నాయకత్వంలో పని చేయటానికి నేను సైతం తెలుగు జాతికి సమిధనవుతానంటూ ప్రజా జీవితానికి తన జీవితాన్ని అంకితం చేయడానికి ముందుకొస్తున్నారు. ఇలాంటి సేవా తత్పరులు కలిగిన మహోన్నతమైన వ్యక్తులు రాజకీయాలలో ఉంటే నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరి ఆశ నెరవేరుతుందని ఇలాంటి వ్యక్తులను రాష్ట్ర అభివృద్ధికి ఎన్నుకోవలసిన బాధ్యత కూడా సమాజంలోని ఓటర్‌పైన ఎంతైనా ఉంది. ప్రజా జీవితానికి ఆదర్శంగా నిలుస్తున్న రిటైర్డ్ ఐఆర్ఎస్ దగ్గుమల్ల ప్రసాదరావు విజయానికి ప్రతి ఒక్కరం కృషి చేసి ఆయన అడుగుజాడల్లో నడవవలసిన బాధ్యత ఎంతైనా ఉంది

## శాంతి భద్రతలను పరిరక్షిస్తాం

**మొదటి పేజీ తరువాయి** చేపడతామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ట్రాఫిక్‌ను క్రమబద్దీకరిస్తామని, అలాగే రాబోయే ఎన్నికలలో దృష్టిలో పెట్టుకొని ప్రశాంత వాతావరణంలో పటిష్టమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా ముందుంటానని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. అందరి సహకారంతో జిల్లాను నేర రహితంగా నిలిపేందుకు, పోలీసులు సేవాభావంతో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు అందరూ సమన్వయంతో సహాయసహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.



## హామీలు జీవో రూపంలో ఇవ్వాలని నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంస్థ బాపట్ల జిల్లా సమ్మె చేస్తున్న సందర్భంగా ప్రభుత్వ పెద్దలతో జరిగిన సమావేశం సఫలం అయినప్పటికీ వారు ఇచ్చిన హామీలు జీవో రూపంలో ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం. జీవోలు ఇచ్చేంత వరకు రకరకాలుగా నిరసనలు తెలియపరుస్తూ 12,13 తారీకుల్లో నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని పారిశుధ్య కార్మికులు నిరసన తెలియపరిచారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా మున్సిపల్ కార్మికుల జిల్లా అధ్యక్షులు డివి సుబ్బారావు, మాల్యాద్రి, అంకాలు,సత్యవతి, సాల్మన్, డి దుర్గా, గోపమ్మ,శారద మరియు కార్మికులు నిరసనలు తెలిపారు.

## బలిజ మహా ద్రోహి జగన్

**-కాపు ఉద్యమ నేత వేల్పూరి**



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాయల సీమ జిల్లాల నుంచి ఒక్క ఎంఎల్‌ఏ స్థానం కూడా బలిజ లకు ఇవ్వకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి మోసం చేశా డని కాపు,బలిజ ఉద్యమ నేత,సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు విమర్శించారు.1956 నుండి రెడ్డి సిఎం లు మోసం చేస్తున్నారని, 72 స్థానాల్లో ఒక్క టీ ఇవ్వ లేదు,ఎస్ సి,ఎస్ టి స్థానాలు తప్ప,అన్ని స్థానాలను రెడ్డి వర్గానికి చెందిన వారికి ఇచ్చి,సామాజిక న్యాయం సమాధి చేశారు అని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు మీద దాడులు, హత్యలు, అత్యా చారా లు చేయడం జగన్ కు అల వాటు గా మారడం సిగ్గు చేటన్నారు.చిత్తూరు, ప్రకాశం జిల్లాల లోని దర్శి ఎమ్మెల్యే లు గా ఉన్న బలిజ లను మార్చి,రెడ్డి వర్గానికి చెందిన వారికీ ఇచ్చి,బలిజ మహా ద్రోహిగా నిరూపించు కున్నార ని శ్రీనివాసరావు పేర్కొన్నారు. వైయెస్ రాజశేఖ రరెడ్డి హిందూ,ముస్లింల మధ్య చిచ్చు పెట్టి 400 మంది మర ణాల కు కారకుడయ్యాడన్నారు, జగన్ అన్ని కులాల మధ్య చిచ్చు పెట్టిన విషయం తెలిసిందే.కాపు కార్పొరే షన్‌లో కడప, అనంతపురం,చిత్తూరు,కర్నూలు, ప్రకా శం,నెల్లూరు జిల్లాల నుంచి ఒక్క బలిజ ను కూడా కనీ సం డైరెక్టర్ గా కూడా నియమించ కుండా కాపు, బలిజ ల మధ్య చిచ్చు పెట్టిన జీవిత కాల ద్రోహి జగన్ అని కా పు ఉద్యమ నేత శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిక్కింలో సి పి యస్ రద్దుకు లేని చిక్కులు,మన రాష్ట్రంలో ఎందుకు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేతన జీవుల కష్టాలను తెలుసుకుని దేశం లోని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్ ను రద్దుచేసి, పాత పింఛన్ విధానం లోకి మారుతుంటే,ఎన్నికల్లో హామీ ఇచ్చి లబ్ధిపొందిన జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు వీలుకాదంటూ మోసగిస్తున్నారని సీపీఎస్ జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ మండిపడ్డారు. సోమవారం మండలంలోని వెల్లటూరులో ఆయన విలేక రుల తో మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇవ్వకుండానే సిక్కిం ప్రభుత్వం పాత పింఛన్ విధానం అమలు చేయడానికి ఈనెల 9న ఉత్తర్వులు జారీచేసిందని,ఓ ప్రకటనలో పేర్కొన్నారన్నారు.ఇప్పటికే రాజస్థాన్, ఛతీస్గఢ్,జార?ండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు సీపీస్ రద్దుచేయగా,తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలు రద్దు చేయడానికి ప్రకటన చేశాయని ఈ సందర్భంగా మురళీమోహన్ గుర్తుచేశారు.సీపీఎస్ పై ఎన్నికల ముందు అవగాహనలేకే హామీ ఇచ్చామని నిస్సిగ్గుగా ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. అవగాహన లేకుండా రాష్ట్ర భవిష్యత్తుతో ఆటలాడేనిర్ణయాలు తీసుకుంటున్నారా? అని ప్రశ్నించారు.సిపిస్ తో పాటు మిగిలిన విషయాల్లోనూ అవగాహనలేదని ప్రభుత్వం ప్రకటించగలదా?అని ఆయన డిమాండ్ చేశారు. అవగాహనలేని రాజకీయ నాయకులనుఅందలం ఎక్కిస్తే పరిస్థితులు ఏవిధంగా ఉంటాయోఉద్యోగ, ఉపాధ్యాయులకు తెలిసి వచ్చిందని,దీనిని గుణపాఠంగా తీసుకొని ఎన్నికల్లో గుణపాఠం చెప్పితీరుతామని మురళీమోహన్ హెచ్చరించారు.

# మండలంలో "బాబు షూటి- భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో సోమవారం మండలంలోని కనగాల, ఆరుంబాక పంచాయితీ కామినేని వారి పాలెం, ఆరుంబాక దళిత వాడల గ్రామాలలో రెండో రోజు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు కలిసి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు వివరిస్తూ పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంచుతూ ఇంటింటికి తిరుగుతూ గ్రామాల్లోని టిడిపి నాయకులు ప్రచారం చేశారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి గాయాలు పాలైన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పడమట గోపి పరామర్శించి తెలుగుదేశం పార్టీ, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడుపు కుమార్ స్వామి, క్లస్టర్ ఇంచార్జిలు ఎం ఆర్ కె మూర్తి, ఉయ్యూరు శివకృష్ణ, ఈ ఊరి దుర్గాప్రసాద్, నాగుల నరేంద్ర, సోమయ్య, గాదే సాంబశివరావు, వేము మోహన్ బాబు, వేము కిరణ్, ముత్తయ్య, ఈ ఊరి కృష్ణారావు, రావూరి అప్పయ్య, కోటయ్య స్వామి, దాసరి రమణ మాస్టర్, ఆల రామకృష్ణ యాదవ్, రాము, షేక్ కరిముల్లా, గోగినేని వసుధ, ఉప్పాల సాంబశివ రావు, తాతా సీతయ్య, పి శ్రీనివాస్ రెడ్డి, బొడుగు ఫణి, బి సుబ్బారావు, అక్కల రామసుబ్బారెడ్డి, చిరంజీవి రెడ్డి, శివారెడ్డి, వి శ్రీనివాసరావు, పెద్దపల్లి లీలా కృష్ణ, కాటూరి శ్రీహరి, లచ్చి రామారావు, సొంటి కోటయ్య, సొంటి సుబ్బారావు, కందులు వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, విన్నకోటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బాలలను బాగా శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దుతాం: జిల్లా విద్యాశాఖ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇన్‌స్పైర్ ప్రదర్శన ని ప్రారంభించిన గుంటూరు,తెనాలి ఉప విద్యాశాఖ అధికారులు పి.వెంకటేశ్వర రావు, ఎం.నిర్మల.విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసే ఓ ప్రయత్నం ఇన్స్పైర్.ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక. బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తుందని గుంటూరు, తెనాలి ఉప విద్యాశాఖ అధికారులు పి. వెంకటేశ్వర రావు, ఎం.నిర్మల లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక గుంటూరు పాత బస్టాండ్ కూడలి లో గల ప్రభుత్వ ఉర్దూ హై స్కూల్ నందు బాపట్ల మరియు గుంటూరు జిల్లాల ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను వారిద్దరూ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదునుపెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహమంది స్తున్నారని అన్నారు. జిల్లాస్థాయి వైజ్ఞానిక, ఇన్‌స్పైర్ ప్రదర్శన లో విద్యార్థులు పాల్గొని వారి మెదడుకు పదును పెట్టుకోడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన ప్రయోగాలను .(ఎగ్జిబిట్లు) రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు.చిత్తూరులో ఈనెల 18వ తారీఖున రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన ప్రాజెక్టులను ప్రకటించారు విజేతలకు సర్టిఫికెట్లు ,మెమెంటో లు బహూకరించారు.బాపట్ల జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక చేసిన నాలుగు ప్రాజెక్టులను రూపొందించిన బాల శాస్త్రవేత్తలను గైడ్ టీచర్లను బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణరావు అభినందించారు రాష్ట్రస్థాయిలో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ,ఢిల్లీ ప్రతినిధి కృష్ణ జస్విన్ , డీ సీ ఈ బీ సెక్రటరీ లలిత్ ప్రసాద్ ,ఉర్దూ డి ఐ ఖాసిం గుంటూరు బాపట్ల జిల్లా సైన్స్ అధికారులు అడుసుమల్లి రవికుమార్, మహమ్మద్ సాదిక్ , సైన్స్ కోఆర్డినేటర్లు గౌసుల్ మీరా, పవని భానుచంద్రమూర్తి సికిందర్ మీర్జాన్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి ప్రహరీ గోడ ఖర్చు జనసేన పార్టీ బరుస్తుంది



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలురోడ్ లో రామాలయం ప్రహరీ గోడ మిచౌంగ్ తూఫాన్ వలన పడిపోవటం జరిగింది. ఆ గుడి బాగోగులు ఎవరు పట్టించుకోకపోయేసరికి బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారి ముందుకు వచ్చి ఆ ప్రహరీ గోడకు అయ్యే ఖర్చు జనసేన పార్టీ పెట్టుకొంటామని మీడియా సమక్షంలో తెలిపారు. గతంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కీ,స్థానిక ఎమ్మెల్యే కీ ఈ గుడి వద్ద మద్యం తాగే వారికీ అడ్డగా మారింది, అక్కడే మున్సిపల్ కార్మికులు చెత్తకూడా నిల్వ ఉంచడం జరుగుతుంది దానిని నిర్మూలించాలని చెప్పినా ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు కావున ఇకనైనా ఇప్పుడున్న మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవాలని వేడుకు న్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, పిట్టల వానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్, కర్లపాలెం మండల ఉపాధ్యక్షులు సురేంద్ర బాబు, మండల సెక్రెటరీ సత్తార్, కారుమూరి అంజనేష్, మహేష్తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు కై అఖిలపక్షం ఏర్పాటు చేయండి: మేధ



బాపట్ల, మేజర్‌న్యూస్: సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు సహచరు లతో కలిసి సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక హెూదా మరియు విభజిత హామీలు సత్వర సాధన కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా కార్యాచరణ రూపొందించాలని విజ్ఞాన పత్రం సమర్పించడం జరిగింది అని కలెక్టరేట్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు తెలియజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతు అశాస్త్రీయ విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ విభజన ఫలితంగా రాజధా నిని కోల్పోవటం కాకుండా రెవెన్యూ లోటు తదితర అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఆంధ్రప్రదేశ్ మొత్తం ఎదుర్కొం టున్నప్పటికీ విభజిత హామీలు అమలులో అలసత్వం చూపించుట చాలా శోచనీయం, కనుక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిపి అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వము వెంటనే ప్రత్యేక హెూదాతో పాటు విభజిత హామీలు అన్ని అమలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ సూచనల మేరకు డిమాండ్ చేయడం జరిగిందని, లేనిపక్షంలో కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో కలుపుకొని ప్రజలలో అవగాహన చైతన్యం కలిగించి ప్రత్యేక హెూదా సాధించేవరకు ప్రత్యక్ష పోరాటానికి పూనుకో వాల్సి వస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాది పార్టీ నాయకులు బోయిన సూరిబాబు, కాంట్రు శరత్ కుమార్, మోర్ల చిన వెంకటేశ్వరరావు, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జనసేన తోనే రాష్ట్ర అభివృద్ధి



రేపల్లె, మేజర్‌న్యూస్: టిడిపి జనసేన సంయుక్త ప్రభుత్వం ద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని రేపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు అన్నారు. సోమవారం రేపల్లె మండలం పరిధిలోగల బొందల గరువు గ్రామ పంచాయతీలో బాబు షూరిటి ప్రోగ్రాంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి మోసం మాట లు చెప్పి అధికారం చేపట్టి ప్రజలను నట్టేట ముంచారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మోజి ,రేపల్లె సురేష్, వర్రీ శివరామకృష్ణ, యర్రగళ్ల వీరయ్య, ఒంపల్లె బసవపున్నయ్య, టిడిపి జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అరాచక పాలన కు రాష్ట్రంలో చరమగీతం పాడాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అరాచక పాలనను అంతమొందించే వరకు జనసేన, తెలుగుదేశం పార్టీ లు సమిష్టిగా పోరాటం చేస్తాయ ని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమ రౌతు అనురాధ అన్నారు.సోమవారం కుచ్చళ్ళపాడు గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి పేరు,ప్రఖ్యాతలు అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చి అరాచక పాలన సాగిస్తున్నారని, తనకు అండగా నిలిచిన వర్గాల పైనే కక్షసాదింపు చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగ పరమైన పాలన సాగటం లేదని జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలన,రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతున్నాయన్నారు.ఈ అరాచక పాలన పై ప్రజలు ప్రశ్నించే రోజులు దగ్గరలో ఉన్నాయని ప్రజాపక్షంగా రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన అంతమొం దించడానికి, జనసేన నేత పవన్ కళ్యాణ్,తెలుగుదేశం పార్టీతో జతకట్టి ప్రజా పక్షంగా పోరాడుతున్నట్టు గుర్తు చేశారు. జనసై నికులు అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేర కు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని రాబోయేది జనసేన, తెలుగుదేశం పార్టీ ల ఉమ్మడి ప్రభుత్వమేనని అనురాధ దీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉందని ఆమె తెలియ జేశారు.సమావేశంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, సోమరౌతు బ్రహ్మం, కోటేశ్వరరావు,నవీన్ తదితరులున్నారు.

## కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా కొండారెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ సమస్త గత నిర్మాణ కార్యక్రమంలో భాగంగా రానున్న ఎన్నికలను దృష్టి లో పెట్టుకొని కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరు కొం డారెడ్డిని అపార్టీ అధిష్టానం నియమించింది. ఆయనను నియమిస్తూ పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పుట్లూరి కొండారెడ్డి మాట్లాడు తూ పార్టీ అప్పగించిన బాధితులను చిత్తశుద్ధితో నిర్వహి స్తానని అన్నారు. కృష్ణాజిల్లాలో అన్ని నియోజకవర్గాలను సమన్వయ చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలియచేశారు.

## స్పందన కార్యక్రమం నిర్వహించిన అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఫిబ్రవరి 12న సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ పి.మహేష్ స్పందన కార్యక్రమం నిర్వహి ంచారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యా దుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువు లోపు చర్యలు తీసుకోని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 48 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీకి విన్నవించుకున్నారని తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు స్పందన సెల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శాంత పాల్



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలానికి చెందిన బీఎస్పీ యువ నాయకుడు బత్తుల శాంతి పాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈద సుధాకర్ రెడ్డి చేతులు మీ దుగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శాంతి పాల్ కొండేపి నియోజకవర్గం బీఎస్పీ యువ నాయకుడుగా పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు నచ్చటంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని నమ్మి బిఎస్పీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు శాంత పాల్ తెలిపారు.

## మహమ్మద్ జాని హఠాన్మరణం



కంభం, మేజర్‌న్యూస్: పట్టణం లోని సూర్య విలేఖరి అన్న మహ మ్మద్ జానీ అనే యువకుడు హఠాన్మరణం చెందడం జరిగింది. ఇతను అందరికి సుపరిచితుడు కంభం సూర్య రిపోర్టర్ షేక్ సుబాని సోమవారం రాత్రి ఇన్నా అల్లా జుమ్మా మసీదులో ఇషాన్ నమాజ్మ రియు జనజా సమాజ్ అనంతరం ఈద్గా సమీపంలోని ముస్లిం (ఖబరస్తాన్) స్మశానవాటికలో మట్టి కార్యక్రమాలు జరుగతాయని ప్రజలు అందరూ తప్పకుండా రావాలని షేక్ సుబాని సూర్య రిపోర్టర్ కంభం తెలిపారు. మహమ్మద్ జానికి పలువురు సంతాపం తెలియజేశారు.

# అత్యుత్తమ ఫలితాలలో బాలికలదే పైచేయి: వైస్ ఛాన్సలర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలోని ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గల 88 డిగ్రీ కళాశా లల్లో చదువుతున్న నాలుగు సంవ త్సరాల హానర్స్ డిగ్రీ ప్రథమ సంవ త్సరం, మొదటి సెమిస్టర్ విద్యార్థుల పరీక్షా ఫలితాలను ఏ.కే.యూ.వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ మారెడ్డి అంజి రెడ్డి సోమ వారం లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విశ్వ విద్యాలయం నూతనంగా ఏర్పాటు చేయబడి నప్పటికీ నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సుకు సంభందించి పరీక్షలను సకాలంలో నిర్వహించామని, అదే సమయంలో పరీక్షా ఫలితాలను సైతం ముందుగానే విడుదల చేయడం జరిగిందని చెప్పారు. తమ యూని వర్సిటీ పరిధిలో మొత్తం 8124 మంది విద్యార్థులు మొదటి సెమిస్టర్ పరీక్షలు వ్రాసేందుకు పేర్లు నమోదు చేసులోగా, వారిలో 7201మంది విద్యార్థినీ విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కావడం జరిగిందని అన్నారు. అనంతరం యూని వర్సిటీ స్థాయిలో ప్రథమ,ద్వితీయ ర్యాంక్‌లను సాధించిన విద్యార్థుల వివరాలను వి.సి. అంజిరెడ్డి వెల్లడిం చారు. బి.ఏ. విభాగంలో దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన షేక్. షర్మిలా బేగం 8.46 ఎస్.జి.పి.ఏ. మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో మొదటి ర్యాంకును పొందగా, యర్రగొండ పాలెంలోని శ్రీ గౌతమి డిగ్రీ కళాశాలకు చెందిన ఎం. సాయి సుధా మాధురి యూనివర్సిటీ స్థాయిలో రెండో ర్యాంకును పొందారు. మొత్తం మీద మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ఉత్తీర్ణత శాతంలోనూ, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయి లో ర్యాంకులు పొందిన వారిలో బాలి కలే పైచేయి సాధించి వారి కుటుంబ, కళాశాలల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేశారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ మారెడ్డి అంజి రెడ్డి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, యూ.జి. కో ఆర్డినేటర్ డాక్టర్ డి.వెంకటేశ్వర రెడ్డి, సి.ఈ. డాక్టర్ ఎం.జ్ఞానేశ్వర్ రెడ్డి, ఏ.సి. ఈ. డాక్టర్ బి.పద్మజ తో బాటు అధ్యా పక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రాలో ఒక్కసారి, కేంద్రంలో మరోసారి బీజేపీని ఆశీర్వదించండి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో ఆంధ్రాలో ఒకసారి కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కన్వీనర్ దారా సాంబయ్య అన్నారు. సోమవారం నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో బిజెపి నిర్వహిస్తున్న పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలను కలుసుకొని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆ పార్టీ నాయకులతో కలసి ఎస్సీ మోర్చా రాష్ట్ర కన్వీనర్ ధారా సాంబయ్య ప్రజలకు వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నాలుగు కోట్లకు పైగా నివాస గృహాలను నిర్మించడం జరిగిందన్నారు. దేశంలోని 12 కోట్లకు పైగా నివాస గృహాలకు కేంద్ర ప్రభుత్వ నిధులతో మరుగుదొడ్ల నిర్మించడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం కోసం పీఎం కిసాన్ పథకం కింద 6000 చొప్పున నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. మూడు కోట్ల గృహాలకు కేంద్ర ప్రభుత్వ నిధులతో విద్యుత్ సదుపాయం కల్పించడం జరిగిం దన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను అందించటం జరుగుతుం దన్నారు. దేశ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేం దుకు జల్ జీవన్ మిషన్ పథకం అమలుపరచడం జరుగుతుందన్నారు దేశ ప్రజల సంక్షేమ అభివృద్ధిని కాంక్షి స్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్రంలోనూ అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉందన్నారు. ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు అన్ని వర్గాల ప్రజలకు తమ ప్రభుత్వం అండదండగా నిలుస్తుందన్నారు.బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రచార కరపత్రాలను ఆయన ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల వెంకట సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు శిష్ట పాండురం గారావు, వాసు, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగనాయకుని కల్యాణం



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలు గు రోడ్ల కోడలిలోని ఆనంద ఆశ్రమంలో వెలసి ఉన్న శ్రీ గోదాదేవి రంగనాయకుల స్వామి కళ్యాణ మహోత్సవం ఆశ్రమ నిర్వాహకులు భైరవానంద స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పురోహితులు మణి బాబు శర్మ వెంకట రమణశర్మలు ఉదయం నుంచి గణపతి పూజ మాన్యాస పూర్వకం పుణ్యావాచకం మండపారాధన సర్వ దేవతల హోమా లు నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని పూల మాలలతో అందంగా అలంకరించి శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ పూర్ణాహుతి హోమం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్క గ్రా మాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారువచ్చిన భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్ర మంలో దొనకొండ మండల ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన చెన్నబోయిన పాప య్యా సుజాత దంపతులు వచ్చిన భక్తుల కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# వంటశాల నిర్మాణానికి భూమి పూజ



చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ నందు దాతల సహకారంతో వంటశాల నిర్మించడానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. 1967-68 బ్యాచ్ పూర్వ విద్యార్థి రిటైర్డ్ ప్రొఫెసర్ చలువాది వెంకటేశ్వరరావు తమ తల్లిదండ్రులు వెంకయ్య, వెంకటరత్నమ్మల జ్ఞాపకార్థం ఈ వంటశాలను నిర్మిం చనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ బి.జవహర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాల అభ్యున్నతి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, చలువాది సుబ్బారావు, శివప్రసాద్, కళ్యాణ్, పాఠశాల హెడ్మాస్టర్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు అల్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 16 గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ




ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ రైతాంగానికి, కార్మికులకు చేసిన మోసాన్ని నిరసిస్తూ ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు పిలు పునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సోమవారం బంద్‌కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్క రిం చారు. ఈ సందర్భంగా కొత్తకోట మా ట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం గించింది అన్నారు. వ్యవసాయం, పరిశ్ర మలు, గనులు, విద్యుత్, అటవీ సంప దలను, రవాణా, బ్యాంకింగ్, ఎల్ఐసి వంటి సంస్థలన్నిటిని అదాని, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పజె ప్పేందుకు ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 16న గ్రామీణ భారత బందును, పారిశ్రామిక సమ్మెను నిర్వహిస్తున్నా మని, దీనిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వకపోగా తెలుగు ప్రజల పోరాట సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మటానికి సిద్ధమయ్యారు అన్నారు. రాజధాని నిర్మాణం పట్టెడు మట్టితో సరిపెట్టారు అన్నారు. కృష్ణా జలాల పంపిణీలో రాష్ట్రానికి ద్రోహం తల పెట్టారన్నారు. ఇటువంటి బిజెపిని రాష్ట్రం నుంచి కాకుండా దేశం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 16 నిర్వహించే దేశవ్యాప్త గ్రామీ ణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్‌డి సర్దార్, ఏఐ టిసి జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌద రి, సిపిఐ సీనియర్ నాయకులు బోడ పాటి సుబ్బారావు, ఏపీ భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి బి.హరికృష్ణ, ఏపీ ముఠా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుకూరి శుభాన్ నాయుడు, రిమ్స్ కార్మిక సంఘం నాయకులు సుబ్బారావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు విజయం చారిత్రక అవసరం

**- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**



బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు విజయం చారిత్రక అవసరమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. సోమవారం బల్లికురవ మండలం గొర్రెపాడు గ్రామానికి చెందిన 60 కుటుంబాలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను సంతమాగులూరు అతిథి గృహంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల బాదుడు తో రాష్ట్ర ప్రజల రక్తం పీలుస్తూ, మాయమాటలు చెప్పున్న సీఎం జగన్ వల్ల ఏపీ సంక్షోభ రాష్ట్రంగా మారిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు విసుగు చెందారని తెలిపారు. ప్రజా వేదిక కూల్చివేతతో మొదలైన పరిపాలన అన్న క్యాంటీన్‌లు రద్దు చేసి,పండుగ కానుకలు, చంద్రన్న భీమా, పెళ్లి కానుకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు సబ్సిడీ రుణాలు, దళిత, బీసీ, ఎస్సీల సంక్షేమ పథకాలు వందకు పైగా పథకాలు రద్దు చేశారన్నారు. జగన్‌ను రాష్ట్ర ప్రజలు రెండు నెలల్లో ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజా తిరుగు బాటు తప్పదని తెలుసుకున్న ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పారిపో యేందుకు సిద్ధంగా ఉన్నాడని, అందుకు హ్యాపీగా దిగిపోతాంఅంటూ ఇటీవల కొత్త డ్రామాకు తెరలే పారన్నారు. 2019 నుంచి జగన్ రూపంలో రాష్ట్రానికి శని దాపురించిందని, రాష్ట్రం అన్ని రకాలుగా నాశనమై పోయిందన్నారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్లికురవ మండల సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, మక్కెన స్వాములు, రాయల అంకమ్మరావు, గుంటూరు వెంకటరామయ్య, మక్కెన సత్యనారాయణ, గొల్లపూడి చిన్న, జంధ్రాజుపల్లి పూర్ణయ్య, పంచాయతీ మెంబర్ గుమ్మడేల చిన్న అంజయ్య, మెట్ల దానారావు, గుంటూరు గిరిబాబు, ఏలూరి నారాయణ, మక్కెన వెంకటేశ్వర్లు కల్లూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో కాపులకు అన్యాయం

**- టిడిపి హయాంలో కాపులకు పెద్దపీట**

**- కాపులు బీసీలు పార్టీకి వెన్నెముక**

**- కొమ్మలపాడు లో 60 కుటుంబాలు టిడిపిలో చేరిక**

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : వైసిపి పాలనలో కాపులకు తీరని అన్యాయం జరిగిందని బీసీలను కాపులను ఆదుకున్న ఘనత టిడిపికి చెందుతుందని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు సంతమాగులూరు అడ్డరోడ్డు లోని ఎమ్మెల్యే గొట్టిపాటి అతిథి గృహంలో



కొమ్మలపాడు కు చెందిన 60 కుటుంబాలు గాదే బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో టిడిపిలో చేరి ఎమ్మెల్యే గొట్టిపాటికి సంఘీభావం తెలిపారు రానున్న రోజుల్లో టిడిపికి అండగా ఉంటామని నాయకులు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి మాట్లాడుతూ మొదటినుంచి టిడిపికి వెన్నెముకగా కాపులు బీసీలు అండగా ఉన్నారని కాపులకు రాజకీయంగా పదవులు ఇచ్చిన ఘనత టిడిపికే చెందుతుందని రానున్నది టిడిపి ప్రభుత్వం మేనని ఆయన అన్నారు టిడిపి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు కాపు కార్పొరేషన్ కు నిధులు ఇవ్వకుండా వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆయన ప్రభుత్వాన్ని దుయ్య బట్టారు నవరత్నాలు అని పేరు పెట్టి నలుగురిలో ఒకరిగా కాపులను చూశారని రానున్న టిడిపి ప్రభుత్వంలో కాపులకు పెద్దపీట వేయనున్నామని తెలిపారు ఒక్క ఛాన్స్ అని చెప్పి రాష్ట్రాన్ని అధ పాతాళానికి తొక్కిన ఘనత ఈ ప్రభుత్వానికి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మోతాదు భాషా టిడిపి జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి ఆదిమూలపు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగోలు గ్రామంలో సచివాలయం భవనం గ్రంథాలయం భవనం వావిరెడ్డిపాడులో మిల్క్ సెంటర్ హెల్త్ సెంటర్ రైతు భరోసా కేంద్రం సచివాలయ భవనం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండెపి నియోజకవర్గ వైసీపీ సమన్వ యకర్త ఆదిమూలపు సురేష్ బాబు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, గ్రామ వైసీపీ నాయకులు



బి.అనిల్ కుమార్ రెడ్డి, చెంచు రెడ్డి డి.శంకర్ రెడ్డి, వాగంటి ప్రసాద్, ఒంగోలు నగర మహిళా అధ్యక్షురాలు పళ్ళ అనురాధ, మాజీ సర్పంచులు ఎం.జయరామిరెడ్డి, రామ్మూర్తి, పాడిబండ్ల నాగేశ్వరరావు, మండల జేసిఎల్ కన్వీనర్ టి.రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అండగా టిడిపి

**- ఎమ్మెల్యే స్వామి**



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎప్పుడు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొండెపి శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మండల టిడిపి కన్వీనర్ రవీంద్రబాబు ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొండెపి శాసనసభ్యులు డాక్టర్ డోలశ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరుగుమల్లిలో చేపట్టిన జయహో బీసీ కార్యక్రమంకు గ్రామం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ మన ప్రభుత్వం రావడం ఖాయం అదేరా పడకండి బీసీలకు న్యాయం జరగాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారం రావాలి అంటూ మరోసారి గుర్తు చేశారు. ఇప్పటివరకు ఈ ఐదేళ్ల పరిపాలన సైకో పరిపాలన నుంచి ప్రజలు విసిగి చెందిన సైకో పోవాలి సైకిల్ రావాలి అనే విధంగా ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని మరోసారి గుర్తు చేశారు. ఎన్నికలు దగ్గర పడటంతో టిడిపి కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఎగరవేరేందుకు కృషి చేయాలన్నారు. టిడిపి అధికారం మళ్ళీ రాగానే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ కూడా ఎంతో పేదలకు ఉపయోగపడే ఈ క్యాంటీన్‌ను మళ్లీ ప్రారంభిస్తారని కావున మన పార్టీ కోసం కష్టపడి పని చేద్దాం పార్టీ జెండా ఎగర వేయాలంటే ఇప్పటినుంచి గ్రామాల్లో ఉన్న ప్రజలు కలిసి చంద్రన్న సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పి.పెదబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, సిహెచ్ బ్రహ్మేంద్ర నరాల సోమయ్య, వి.శివాజీ, నల్లమోతు వెంకటేశ్వర్లు, జీవి వెంకటేశ్వర్లు, బత్తిన కృష్ణారావు, రెడ్డిపాలెం, టిడిపి యువ నాయకుడు రమేష్ రెడ్డి, అక్కచెరువుపాలెం సాంస్కృతిక విభాగ అధ్యక్షులు రావి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు బూచేపల్లి ఎన్నికల ప్రచారం



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 12వ వార్డు పుట్టా బజారు జడ్పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. సాయంత్రం 5గంటలకు శివ రాజ్ నగర్‌లో మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వ్యక్తి గత కార్యదర్శి సందిరెడ్డి నరేంద్ర రెడ్డి తెలిపారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

# వైసిపి పాలనలో మత్స్యకారుల అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మత్స్యకార గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీలోనే జరిగిందని కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీకార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని పాకల పంచాయతీ చెల్లెమ్మ గారి పట్టపు పాలెంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ తెలుగుదేశం పార్టీ పాలనలో మత్స్యకారుల సంక్షేమం కోసం 800 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని మత్స్యకారులకు గుర్తు చేశారు. 50 సంవత్సరాలకే మత్స్యకారులకు పెన్షన్ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకేదక్కుతుందన్నారు. మత్స్యకారుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు, మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా వలలు, బోట్లు, డీజిల్, ఐస్ బాక్సులతోపాటు మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు టీవీఎస్ ద్విచక్ర వాహనాలను కూడా తెలుగుదేశం ప్రభుత్వం అందించింది అన్నారు. మత్స్యకారులకు అవసరమైన పనిముట్లు కూడా ఆదరణ పథకం ద్వారా అందించామన్నారు. మత్స్యకార గ్రామాల్లో తుఫాన్ ప్రభావాల నుండి తట్టుకునే విధంగా తుఫాన్ షెల్టర్ల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వంలోనే తెలియజేశారు. వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు 4000 రూపాయల భృతి అందించి తెలుగుదేశం ప్రభుత్వం వారిని ఆదుకుందన్నారు. తెలుగుదేశం



ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో ఆక్వా ఎగుమతుల్లో దేశం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో 21 లక్షలకు పైగా మత్స్యకార కుటుంబాలు ఉంటే ప్రస్తుత వైసిపి ప్రభుత్వం కేవలం లక్ష మందికి మాత్రమే మత్స్యకార భరోసా అందించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కుటుంబంలో నలుగురు వేటకు వెళుతుంటే ఒక్కరికి మాత్రమే భరోసా కల్పించి గంగపుత్రుల పొట్టలు కొట్టిన ఘనత వైసిపీ ప్రభుత్వాని దేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 217 ను తీసుకువచ్చిన ప్రభుత్వం మత్స్యకారుల ఆధీనంలో ఉండే చెరువులను లాక్కున్నారని గుర్తు చేశారు. జీవో నెంబర్ 30ని తీసుకువచ్చి మత్స్యకారులకు వచ్చే సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా సబ్సిడీలను పూర్తిగా ఎత్తివేసారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్న బీసీల 34 శాతం రిజర్వేషన్లను జగన్మోహన్ రెడ్డి అసమర్థత వలన 24 శాతానికి తగ్గించారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా అధికారంలోనికి వస్తుందని, మత్స్యకార గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే కాకుండా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులువేల్పుల సింగయ్య,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొనపురెడ్డి సుబ్బారావు, నాయకులు మించల బ్రహ్మయ్య, సన్నిబోయిన మాలకొండయ్య, వేల్పుల వెంకటరావు, శీలం చంటి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా ఇంచార్జి పగడాల రంగస్వామి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి ఏపీ సిసి జనరల్ సెక్రెటరీ నంద్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నియమించడం జరిగినది. సమస్త గతగా బలోపేతం చేసి రాబోవు అసెంబ్లీ పార్లమెంటు ఎలక్షన్లలో సరైన కాండిడేట్లు పిసిసి అధ్యక్షురాలు షర్మిలకి రిపోర్ట పంపిస్తాం నియోజకవర్గ నంద్యాల జిల్లాలో నన్ను నియమించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం నంద్యాల జిల్లా తీసుకొస్తామని రంగస్వామి అన్నారు.

# ప్రతి అర్జీకు ప్రాధాన్యత ఇవ్వాలి

**సకాలంలో ప్రజల సమస్యలను పరిష్కరించాలి**

**'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చిన ప్రతి అర్జీకి అధిక ప్రాధాన్యం ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 250 అర్జీలు వచ్చాయన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ఒకే సమస్యపై ప్రజలను కార్యాలయాల చుట్టూ పదేపదే తిప్పుకోవద్దని అధికారులను ఆయన ఆదేశించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడారు.

కొన్ని అర్జీలను పరిశీలిస్తే....

1. శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామం నుంచి బి.నాగేంద్రమ్మ ఫోన్ చేశారు. చేయూత పథకానికి సంబంధించి వాలంటీరు, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్దిష్ట సమయంలో తమ దరఖాస్తును నమోదు చేయలేదని, తమకు న్యాయం చేయాలని కలెక్టర్ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు.

2. కంభం నుంచి రహంతుల్లా ఫోన్ చేశారు. కొందరు మా స్థలాలను ఆక్రమించి బెదిరిస్తున్నారని, వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ ఈసమస్యను వెంటనే పరిష్కరించాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

3.బేస్తవారిపేట మండలం పాపాయపల్లి గ్రామం నుంచి పి. వెంకటస్వామి ఫోన్ చేశారు. తాను వికలాంగుడినని, జగనన్న ఇళ్ల స్థలాలు పంపిణీలో తనకు దూరంగా స్థలాన్ని కేటాయించడంతో ఇబ్బందిగా ఉందని దగ్గరంలో స్థలం ఇప్పించవలసినదిగా కలెక్టర్ను కోరారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్, ఝాన్సీ లక్ష్మి, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గుడిపాటిపల్లిలో వైసీపీ వీడి 20 కుటుంబాలు టిడిపిలో చేరిక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుడిపాటిపల్లి గ్రామం నుంచి వైస్సార్సీపీ పార్టీ వీడి టీడీపీలోకి చేరిన వారిలో అన్నపురెడ్డి కొండారెడ్డి, ముక్కు శ్రీనివాసులు రెడ్డి, రెడ్డెమ్ శ్రీనివాసులు రెడ్డి, చేతల వెంకటేశ్వర్లు ఇంకా వీరితో పాటు 20కుటుంబాల వాళ్ళు పార్టీ ఇంచార్జి డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మీద అభిమానంతో టీడీపీలో చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ కుమార్, మండల పార్టీ అధికార ప్రతినిధి గంజి రాజశేఖర రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్లు రెడ్డి, గోనా బర్నబాస్, తెలుగు రైతు అధ్యక్షులు గుంతక నర్సింహారెడ్డి, ఐటీడీపి దేవా, మనీషా, యూత్ నాయకులు బాసు సుబ్బారెడ్డి, చెన్న రాజు, నారాయణ బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్విస్ విద్యాసంస్థలకు వూసాంగ్ విద్యాలయంతో గ్లోబల్ భాగస్వామ్యం




ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ విద్యా సంస్థలు దక్షిణ కొరియాలోని వూసాంగ్ విశ్వవిద్యాలయంతో గ్లోబల్ భాగస్వామ్యాన్ని ఏర్పరుస్తాయి. ప్రపంచ విద్యా ప్రమాణాలు, సహకార ఆవిష్కరణలకు దాని నిబద్ధతను నొక్కిచెప్పే ఒక మైలురాయి చర్యలో, క్విస్ విద్యా సంస్థలు 22 జనవరి 2024న దక్షిణ కొరియాలోని డేజియోన్‌లో ఉన్న వూసాంగ్ విశ్వవిద్యాలయంతో అధికారికంగా అవగాహన ఒప్పందం (యంఓయు)పై సంతకం చేశాయి. ఈ భాగస్వామ్యం క్విస్‌తో పాటుగా ఉంది. దక్షిణ కొరియాలోని టాప్ 5 ప్రైవేట్ యూనివర్శిటీలలో ఒకటి, సంస్థ గ్లోబల్ ఔట్రీచ్, డెవలప్‌మెంట్ ప్రయత్నాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. క్విస్ విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఈ సహకారాన్ని "క్విస్ ప్రయాణంలో ఒక పెద్ద మైలురాయి"గా అభివర్ణించారు. విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో, అంతర్జాతీయ పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడంలో దాని కీలక పాత్రను నొక్కి చెప్పారు. ఇది భారతదేశం జాతీయ విద్యా విధానం 2020 ఆదేశాలకు కట్టుబడి ఉంది, ఇది విద్య అంతర్జాతీయీకరణ, పరిశోధన సహకారం, విద్యార్థులలో ప్రపంచ నైపుణ్యాల అభివృద్ధి ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఈ సంచలనాత్మక ఒప్పందం ప్రకారం, రెండు సంస్థల విద్యార్థులు మరియు అధ్యాపకులు మార్పిడి కార్యక్రమాలు, ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు, సహకార అకడమిక్ ఈవెంట్‌లు, సెమినార్‌లలో పాల్గొంటారు.

అకడమిక్ జ్ఞానం, వాస్తవ-ప్రపంచ అనువర్తనానికి మధ్య అంతరాన్ని తగ్గించే మరింత పరస్పరం అనుసంధానించబడిన, సమగ్రమైన విద్యా పర్యావరణ వ్యవస్థను రూపొందించే దిశగా ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. క్విస్ విద్యాసంస్థలు, వూసాంగ్ విశ్వవిద్యాలయం ఈ ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినందున, విద్యార్థులు, అధ్యాపకులకు భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తోంది. ఈ భాగస్వామ్యం అంతర్జాతీయ విద్యా సహకారాలలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది, ప్రపంచ స్థాయిలో స్థిరమైన అభివృద్ధి, విద్యా నైపుణ్యం ఎజెండాను ముందుకు నడిపిస్తుందన్నారు.

# 10 కుటుంబాలు టిడిపిలో చేరిక



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాకల పంచాయతీ చెల్లెమ్మగారి పట్టపుపాలెంలో 10కుటుంబాలు వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశంపార్టీలో చేరారు. సోమవారం కొండేపి శాసనసభ్యులు డోల బాలవీరాంజనేయస్వామి ఆధ్వర్యంలో చెల్లెమ్మగారి పట్టపుపాలెంకు చెందిన కటారిరాంబాబు, కటారి బాలరాజు, నాగరాజు, కోడూరి పోల్ రాజు, వాయిల కృష్ణ, కటారి జాలయ్య తోపాటు వీరికి చెందిన మరో నాలుగు కుటుంబాలకు ఎమ్మెల్యే స్వామి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 25వ వార్డులో భవిష్యత్తు గ్యారంటీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతమ్మ, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని 25వ వార్డులో 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతిఒక్కరి ఇంటికి వెళ్లి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళలు, 25వ వార్డ్ తెలుగు మహిళలు, పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'మాతృత్వం ఒక వరం దత్తత దానికి మరో మార్గం'

**విదేశీ, స్వదేశీ దంపతులకు దత్తత పాపల ధృవీకరణ పత్రాలను అందజేసిన కలెక్టర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'మాతృత్వం ఒక వరం దత్తత దానికి మరో మార్గం' అని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. సోమవారం ప్రకాశం భవనంలో ఇద్దరు ఇతర దేశ, రాష్ట్రవాసుల ఇద్దరు దంపతులకు దత్తత పాపలను కలెక్టర్ అందజేశారు. దత్తత ఆధీకృత దత్తత ఏజెన్సీ ద్వారా అధికార సంస్థ మాత్రమే దత్తత ప్రక్రియ న్యాయ బద్ధకంగా జరుగుతాయి. వీదేశీ దత్తత ప్రక్రియలో బాగంగా దత్తత తీసుకోబోయే అమెరికా వాసులైన మైకెల్ లాలి, అంబర్‌లకు దత్తత తీసుకున్న పాపకు అందజేశారు. కర్ణాటక రాష్ట్రవాసులకు దత్తత తీసుకున్న పాపను అందజేశారు. దత్తత తీసుకోనదలచిన తల్లిదండ్రులు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉండి ఆర్థికంగా కుడా దత్తత పొందిన బిడ్డను చక్కగా తీర్చిదిద్దే ప్రేరణ గలవారై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ, శిశు సంక్షేమ, సాధికారితా అధికారిణి తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి జనసేనకు మద్దతు ఇస్తాం

**15వ డివిజన్‌లో పర్యటిస్తున్న జనచైతన్య బృందానికి ప్రజలు భరోసా**



ఒంగోలు, మేజర్‌న్యూస్: అన్నీ పార్టీలను చూశాం, పాలకులను చూశాం కాని ప్రజల సంక్షేమం, అభివృద్ధిని పట్టించుచునే పరిస్థితి లేదు, వచ్చే ఎన్నికల్లో ఈ సారి పవన్ కల్యాణ్‌కు మద్దతు ఇస్తామని నగర ప్రజలు భరోసాను ఇస్తున్నారు.

సోమవారం 15వ డివిజన్ అధ్యక్షులు మర్రిపూడి ఉదయ్, ఉపాధ్యక్షులు ఉంగరాల సాయి ఆధ్వర్యంలో 84వ రోజు ఒంగోలులోని 15వ డివిజన్ రామ్ నగర్ 7,8,9లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తాను అధికారంలోకి వస్తే మా మహిళలకు ఏమి చేస్తారో తెలియజేసిన విధానం మమ్మల్ని బాగా ప్రభావితం చేసిందన్నారు. ఇప్పటివరకు నాయకులు మాటల్లోనే చెప్పారు కానీ ఆచరణలో చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర కార్యదర్శులు ఆకుపాటి ఉష, గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఉంగరాల వాసు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు నరేష్ చెన్ను, వీర మహిళ పల్ల ప్రమీల, తదితరులు పాల్గొన్నారు

## బుజ్జమ్మకి మంత్రి మేరుగ ఘన నివాళి



నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తకోట గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ నూకతోటి రాజేష్ మాతృమూర్తి నూకతోటి బుజ్జమ్మ సోమవారం మరణించడంతో సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త మంత్రి మేరుగ నాగార్జున బుజ్జమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. మంత్రి వెంట రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్ ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు, మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ మాజీ ఏఎంసీ చైర్మన్ ఎలగంటి పిచ్చిరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోలిలేని కోటేశ్వరరావు, పులిచెర్ల పరంధామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి: ఎంఈవో కొండారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక నాణ్యమైన విద్యను అందించి ఉన్నతస్థాయిలో రాణించే విధంగా కృషిచేయాలని యంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వి.ఆర్.నగర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీచేసి అనంతరం విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రాథమికస్థాయి నుండి సాల్ట్ పథకంలో భాగంగా టీచ్ టూల్, టీపిటి విధానం, టోఫెల్ వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అదేవిధంగా బడిబయట పిల్లలు లేకుండా నూరుశాతం నమోదుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. అనంతరం స్థానిక భవిత కేంద్రాన్ని సందర్శించి దివ్యాంగుల పిల్లలు లేకపోవడంతో పిల్లలు కేంద్రానికి హాజరు అయేవిధంగా చూడాలని లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని భవిత కేంద్రం నిర్వాహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యంఇఓ కొండారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరలు కూరగాయలు అమ్మకాలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయంతో ఎటువంటి రసాయన ఎరువులు పురుగుమందులు వాడకుండా సేంద్రియ ఎరువులు ఎరువులతో పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యంగా జీవించొచ్చని టి సౌజన్య తెలిపారు. పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణ బయట ప్రకృతి వ్యవసాయం సిబ్బంది సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను ప్రజలు కొనుగోలు చేసుకునేందుకు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రకృతి వ్యవసాయ సాగు కూరగాయలు అమ్మకాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోసౌజన్య,ఐ సి ఆర్ పి లుసౌజన్య ఇంచార్జెస్ లో కస్తూరి. కుసుమ వెంకటరెడ్డి పుష్కాంతమ్మ , యామని, కృపావతి, ఏసేబు, కొండలు , శివరామకృష్ణ, లావణ్య, రేఖ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల రెడ్డి పై కోన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పై కోన రఘుపతి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ ఇంచార్జి తాడికొండ వెంకటేశ్వరరావు మరియు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని ఎవరికి భయపడమని మీ తండ్రిగారైనటువంటి కోన ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా,మంత్రిగా, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా,గవర్నర్ గా అంచ లంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగారని మీరు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచే ఓనమాలు దిద్దు కున్నారని,మరి అలాంటి కుటుంబ నేపథ్యం నున్న మీరు పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరి కాదన్నారు. చేసిన వ్యాఖ్యలనువెంటనే ఉపసంహరించుకోవాల ని,లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.మేము మీ లాగా పదవుల కోసం పార్టీ మారలేదని,మీరు కాంగ్రెస్ పార్టీ లో ఓనమాలు నేర్చుకొని నేడు పీసీసీ అధ్యక్షురాలి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో జరిగిన రోడ్ షో,పబ్లిక్ మీటింగ్ విజయవంతం కావడంతో జిల్లా వైసీపీ నాయకుల్లో భయం మొదలైం దని,అందువల్లనే షర్మిల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ కి కేటాయి ంచిన నిధులు,అక్రమ ఇసుక మాఫియా,జగనన్న ఇళ్ళ స్థలాలలో జరిగిన అక్రమాల గురించి ప్రశ్నిస్తే సమాధా నం చెప్పకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం సారి కాదన్నారు.ఈ కార్యక్రమంలో వేమూరు మండల ప్రెసిడెంట్ పీవీ ఎస్ ఎస్ మూర్తి,భట్టిప్రోలు మండల ప్రెసిడెంట్ ఎన్ఏడు కొండలు,యువజన నాయకులు యార్లగడ్డ రాజేష్, దాసరి నాగబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తుఫాన్ పంట నష్ట పరిహారం అందించాలని వినతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో గతసంవత్సరం డిసెంబరు 3,4తేదిల్లో కురిసిన వర్షాలకు నాగులుప్పలపాడు మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని రైతు కౌలు రైతు సంఘాల ఆద్వర్యంలో సోమవారం డిప్యూటి తహశీల్దార్ ఎన్.జయలక్ష్మికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతి బాబు మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో మిర్చి, పొగాకు, మినుము తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఈనేపధ్యంలో 6వ తేదిన జిల్లాకలెక్టరు దినేష్ కుమార్ మండలంలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వెంటనే దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసి నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కూడ జనవరినెలలో సంక్రాంతి లోపు నష్టపరిహారం అందిస్తామని ప్రకటించింది కాని నేటికీ పరిహారం అందించలేదన్నారు. అదేవిదంగా గత సంవత్సరం రబీ పంటలకు సంబందించి భీమా పరిహారం నవంబరు నెలలో చెల్లిస్తామన్నారు అవికూడ నేటికీ చెల్లించలేదన్నారు. ఇప్పటికైన రె విన్యూ శాఖద్వార ప్రభుత్వం దృష్టికీ తీసుకువెళ్ళి రైతులకు నష్టపరిహారం, భీమా పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అద్యక్ష కార్యదర్శి మారెళ్ళ వెంకట్రావు, జి.బసవ పున్నయ్య, కౌలురైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్, రైతులు కొప్పర్తి శ్రీను, దాసరి ఆంజనేయులు, పి.యోనా, బాబు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే యువతకు భవిష్యత్తు: పాలేటి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశం నియోజకవర్గం సమన్వయకర్త పాలేటి నారాయణస్వామి ఇంటి వద్ద సోమవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో లబ్ధి పొందిన వారు ఈరోజు వలస పోయారని వారికి త్వరలో గుణపాఠం చెప్పే రోజులు ముందుండా యని చెప్పారు. బిజెపి ఒక మతతత్వ పార్టీ అని,బిజెపి లాంటి ప్రభుత్వం ఎప్పుడు చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ద్రోహం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డియేనని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీయే అని ఆయన కొనియాడారు. యువకులకు భవిష్యత్తు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, సంక్షేమం, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ కళ్ళముందే తండ్రిని, నాయనమ్మను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా వస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ను సోషల్ మీడియాలో విమర్శించడం సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు. ముందుగా దక్షిణ బైపాస్ నుంచి కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త పాలేటి నారాయణ స్వామి ఇంటి వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్.సురేష్ బాబు, కావలి నియోజకవర్గం సమన్వయకర్త చింతల వెంకారెడ్డి, కావలి మహిళా అధ్యక్షురాలు మానస,మోహన్ రెడ్డి, అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైవీ సుబ్బారెడ్డిని కలిసిన ఎంపీపీ తాటికొండ, జెడ్పీటీసీ మారం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: తాడేపల్లిలో తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ చైర్మన్ ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు ప్రస్తుత రాజ్యసభ అభ్యర్థి వైవి సుబ్బారెడ్డినీ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా మర్యాదపూ ర్వకంగా తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి కలిశారు. ఈ కార్యక్ర మంలో బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పోశం సుమల త శ్రీకాంత్ రెడ్డి, దర్శి మండల నాయకులు గం గిరెడ్డిపాలెం యల మంద రెడ్డి బొకే అందజేసే శుభా కాంక్షలు తెలిపారు.

## రైతులు ఈకేవైసీ నమోదు చేసుకోవాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని దేశాయిపేట - 1, 3 రైతు భరోసా కేంద్ర నందు పిఎం కిసాన్‌కు సంబంధించి రైతులందరూ 16న ఇన్స్టాల్మెంట్ కొరకు ఈకేవైసి చేయించుకోవాలని ఈకేవైసి సిఎస్‌సి, విలేజ్ నోడల్ ఆఫీసర్ రైతు భరోసా కేంద్రం నందు చేయించుకోవాలని మండల వ్యసాయాధికారి ఐ.కాశీ విశ్వనాథ్ తెలియ చేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 12 నుండి 21 వరకు ప్రతి రైతు భరోసా కేంద్రం నందు పీఎం కిసాన్ ఈకేవైసి చేయించుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఏఓ ఐ.కాశీ విశ్వానాథ్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టంట్ మనీషా, రైతులు పాల్గొన్నారు.

## దర్శి నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

**- మీనా కుమారి**



దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి ఎమెల్యే స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని మీనా కుమారి తెలిపారు. దొనకొండకు చెందిన మీనా డిగ్రీ వరకు చదివారు. బయట నుండి వచ్చిన వారు కాకుండ స్థానికులే ఎమెల్యేగా ఉండాలని, ఆవిధంగా అయితే ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. దొనకొండ మండలంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రం లోని మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నుండి బర్రెలక్క స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ రెండు తెలుగు రాష్ట్రాలలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శిలో మీనా స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తుండంతో నలుగురు చేరిన చోట మీనా గురించే చర్చ.

## రగ్బీ పోటీలకు ఎంపికైన బికే పాడు పాఠశాల విద్యార్థులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూర పాడు జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు వెన్నపూస ఓంకార్ మహేశ్వర రెడ్డి, వెదురూరి తులసి హర్షిణి లు జాతీయ స్థాయిలో సబ్ జూనియర్ రగ్బి పోటీలకు ఎంపికయ్యారు. గుజరాత్ రాష్ట్రం గాంధీ నగర్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. ప్రధానోపాధ్యాయుడు పి.సుబ్బా రావు, పీఈటీ ఎస్.రవి ప్రసాద్ రెడ్డి, సర్పంచి మందా శ్యామ్సన్, ఎంపీటీసీ బాల కోటయ్య, మాజీ సొసైటీ అధ్యక్షుడు, ఉప సర్పంచి పులి ప్రసాద్ రెడ్డి, పీఎంసీ చైర్మన్ వై క్రిష్ణా రెడ్డి, సంగన యోగిరెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం ఎస్.అంజి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం

## - జనంలోకి జనసేన, తెలుగుదేశం - ప్రజా క్షేత్రంలోకి గరికపాటి

## - ప్రజలు కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ ముందుకు వెళుతున్న గరికపాటి





దర్శి, మేజర్‌న్యూస్: జనం నేత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. జగన్ వ్యవస్థలు అన్నిటిని నాశనం చేసారని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసారని అన్నారు. జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వైకాపాను బంగాళాఖతంలో కల్పిందేనుకు జనసేన, టిడిపి సిద్ధంగా ఉన్నాయని గరికపాటి అన్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలు కష్ట సుఖాలు తెలుసుకుంటూ వారి కష్టాలలో పాలు పంచుకుంటూ ప్రజా క్షేత్రంలో ప్రజలు మన్ననలను గరికపాటి వెంకట్ పొందుతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ముందుకు సాగుతు దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ సోమవారం నియోజకవర్గంలోని పర్యటించారు.పార్టీ నాయకులను, కార్యకర్తల కుటుంబాలను కలుసుకొని వారి బాగోగులను తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని నింపి కొంతమేర ఆర్థిక సహాయం అందించి ఓదార్పునిచ్చారు. దొనకొండ మండలం గుట్టమీదపల్లెలో జనసేన కుటుంబ సభ్యుడైన గోరంట్ల వెంకటరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబంలో ఒకరిని కోల్పోవడం చాలా బాధ కలిగిస్తుందని వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వంతుగా కొంత ఆర్థిక సహాయం అందించి వారికి ధైర్యాన్ని కలుగజేశారు. అదేవిధంగా దొనకొండలోని కొదమల ప్రవీణ్ ఇంటికి వెళ్లి వారి బాగోగులు తెలుసుకొని వారికే కొంత సహాయం అందించిన వెంకట్‌ను పలువురు అభినందించారు. దొనకొండ మండలం ఎర్రబాలెం గ్రామంలో సగిణాల భూతప్ప వారిని ఓదార్చారు.దొనకొండ మండలం రామాపురం గ్రామంలో మన పార్టీ సానుభూతిపరులు ముఖ్య నేతలైన పలువురిని ఆయన కలుసుకొని వారితో కొద్దిసేపు పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అదేవిధంగా గ్రామంలోని ముఖ్యులైన చిన్న కాశయ్య కుటుంబానికి కూడా కొంత ఆర్థిక సాయం అందించారు. దర్శి దొనకొండ మండలాలలో గరికపాటి వెంకట్ అధినేత పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో పేద ప్రజల బాగోగులను తెలుసుకొని ఇంటింటికి వెళ్లి ఓదార్చడం పలువురికి ఆదర్శంగా నిలిచారని ప్రజలు అంటున్నారు. ఈకార్యక్రమంలో కామేపల్లి చెంచయ్య, కోటయ్య, రమణయ్య యాదవ్, మగ్బుల్, సర్దార్, కోటేశ్వరరావు తదితర టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## 14న వైకాపా కార్యాలయం ప్రారంభం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం వైకాపా కార్యాలయం ఈ నెల 14న ప్రారంభోత్సవం చేయనున్నట్లు మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. దర్శి పొదిలి రోడ్డులోని గౌతమి జూనియర్ కాలేజీ వద్ద జరుగునని తెలిపారు. వైకాపా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొనాలని శివ ప్రసాద్ రెడ్డి కోరారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాశీనాథ్ ప్రత్యేక పూజలు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని రాయవరం గ్రామం నందు శ్రీ లక్ష్మి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా జనసేన నాయకుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ విచ్చేసి స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం జనసేన నాయకులు మరియు కార్య కర్తలతో రానున్న ఎన్నికల దృష్ట్యా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ జనసేన నాయకులు బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీను, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, జిల్లా ప్రొగ్రామ్ కమిటి కో-ఆర్డినేటర్ వీరిశెట్టి శ్రీను, బెల్లంకొండ రామక్రిష్ణ, ఆది నారాయణ, ఆవుల వెంకట్, షఫీ, యాదగిరి శివ, గుండెబొమ్ము శ్రీను, రాయవరం జనసేన నాయకులు చందు, వెంకట నారాయణ, కార్తీక్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## శనగ పంటకోత ప్రయోగం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో శనగ పంట కోత ప్రయోగంను దర్శి ఎ.డి.ఎ బాలాజీ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి యండి ఫరూక్ నిర్వహించారు. 5ఐ5మి.మి లలో కోత ప్రయోగం నిర్వహించగా 3.8కేజీలు దిగుబడి వచ్చిందని ఈ ప్రకారం ఎకరాకు 4క్వింటాలు దిగుబడి వస్తుంది అన్నారు. ఈ గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 14న అధిక జన మహా సంకల్ప సభ



దర్శి, మేజర్‌న్యూస్: అధిక జన మహాసంకల్ప సభ ఈ నెల 14న జరుగుతుంది అని దళిత సేన నాయకులు తెలిపారు. అందులో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. రాష్ట్ర దళితసేన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐక్యత విజయపథం మాజీకలెక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో అధికజన మహాసంకల్ప సభజరుగుతుంది. గుంటూరులో నాగార్జున విశ్వవిద్యాలయ యూనివర్సిటీ వద్ద అధికజన మహాసంకల్ప సభ జయప్రదం చేయాలని రాష్ట్ర దళితసేన దర్శినియోజకవర్గ అధ్యక్షులు, బీసీ సంక్షేమసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి, పీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ అన్నవరపు వెంకటేశ్వరరావు ఉన్నటువంటి రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే, నాగేశ్వరరావు, కండ్లకుంట, ఇచ బాలకృష్ణ, జెడ్రాసుపల్లి జోసఫ్ కోరారు.

## కర్ర సతీష్‌కు కరణం వెంకటేష్ పరామర్శ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు సచివాలయ కన్వీనర్ అయిన కర్ర సతీష్‌బాబును పరామర్శించారు. మాతృవియోగం పొందిన కర్ర సతీష్‌బాబు నివాస గృహానికి సోమవారం కరణం వెంకటేష్ బాబు చేరుకుని కర్ర జెస్సీ భాగ్యమ్మ పార్థీవ దేహానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం కర్ర సతీష్ బాబును ఆయన కుటుంబ సభ్యులను కరణం వెంకటేష్ బాబు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరి ప్రసాద్‌రెడ్డి, డొక్కా ప్రవీణ్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కర్ర సతీష్‌బాబు బంధుమిత్రులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గొట్టిపాటికి సంఘీభావం తెలిపిన వెంపరాల ఎస్సీ కాలనీ వాసులు





అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని వెంపరాల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన పలువురు అడ్డరోడ్డులోని అతిథి గృహంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పాలన గాడి తప్పిందని పాలనను సరైన మార్గంలో పెట్టాలంటే అది చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని దోచుకోవటం దాచుకోవటం మినహా రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి చేసింది ఏమీ లేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవికి జగన్ అనర్హుడని గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని టిడిపి అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఒక ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. పన్నులు చార్జీలు పెంచనని హామీలు గుప్పించిన జగన్ అధికారంలోకి రాగానే ప్రజలపై ఎడాపెడా బస్సు, కరెంటు, నిత్యవసర సరుకుల ధరలు పెంచారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా అమలయ్యాయని రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పరిపాలనాదక్షుడు విజన్ కలిగిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ను గెలిపించి రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో మున్నంగి బాబురావు, నాగేష్, గరిగల అంకయ్య, డేవిడ్, అబ్రహం, ఆనందరావు, డేవిడ్, ఎడ్లపల్లి నాగేష్ బాబు, మంద దేవసహాయం తదితరులు ఉన్నారు

## కరణం బలరాంచే సీసీ రోడ్డు ప్రారంభం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం చేతుల మీదుగా సీసీ రోడ్డు ప్రారంభోత్సవం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని



3వ వార్డులో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా కరణం బలరాం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ రూ.15లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, కలవకూరి యానాది రావు, షేక్ సలీమ్, ప్రతాప్, కంకణాల నాని, బత్తుల అనిల్, గుంటూరు ప్రభాకర్‌రావు, కోడూరి ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ డీఈ పి యేసయ్య,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తజంటకు కరణం వెంకటేష్ శుభాకాంక్షలు

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు నూతన వధూవరులకు తన అమూల్యమైన శుభాకాంక్షలు అందజేశారు. స్థానిక 30వ వార్డులో నివాసముంటున్న వేపురి దాసు కుమారుడు వంశీకి ప్రిస్కిల్ల వివాహ వేడుకకు సోమవారం నిర్వహించగా ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులకు అంక్షింతలు వేసి, తన అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపా అరుణ్, కాగితాల ప్రకాష్, కట్టా రాము, బడుగు విమలాకర్, అంగడి సురేష్ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## కాపు సేవా ట్రస్టు సేవలు ప్రశంసనీయం



చీరాల, మేజర్‌న్యూస్: సామాజిక సేవా కార్యక్రమాలలో కాపు సేవా ట్రస్టు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు ప్రముఖులు కొనియాడుతున్నారు. జనసేన పార్టీ నేత రావూరి బాలాజి ఆధ్వర్యంలో మండలంలోని తోటవారిపాలెం గ్రామంలోని వీవర్స్‌కాలనీలో సోమవారం స్వర్గీయ రావూరి వెంకట సుబ్బయ్య-మీనాక్షమ్మల జ్ఞాపకార్ధం డొక్కా సీతమ్మ, పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రావూరి బాలాజీ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి నాటి నుంచి 11వ వారం వరకు ట్రస్టు వ్యవస్థాపకులు రావూరి వెంకటేశ్వర్లు, కోటేశ్వరమ్మ నిర్వాహనలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసైనికుల సమిష్టి కృషితో నిరంతరం అల్పాహారం మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల అనిల్‌కుమార్, కారంపూడి పద్మిని, బి ఉషారాణి, బిట్ర సురేష్, గెత్తా వెంకటేశ్వరమ్మ, పఠాన్ బాష, గంజి మల్లేశ్వరరరావు తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టుదలతో కృషి చేస్తేనే విజయం

చీరాల, మేజర్ న్యూస్: పోటీ ప్రపంచంలో ప్రతీ విద్యార్థి పట్టుదలతో కృషి చేస్తేనే విజయం సాధించగలరని మోటివేషనల్ స్పీకర అయిన విశ్రాంత సీనియర్ డైరెక్టర్ కందేపి రాజశేఖర్ సూచించారు. మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వైఏ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సంస్థ అధ్యక్షుడు ఎ నాగవీరభద్రాచారి అధ్యక్షతన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రమణమ్మ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, పోటీ తత్వం ప్రతీ విద్యార్థిలో ఉండాలని అప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్ యల్లమందారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి, సాహితీవేత్త బీరక సుందరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో బోటుకు రమేశ్ బాబు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తోట వెంగన్న పాలెం గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కూటాల ప్రసాద్ సోదరుడు గోపి వివాహ వేడుకల్లో జనసేన పార్టీ దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ బొటుకు రమేష్ బాబు వివాహ వేడుకల్లో పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దర్శి మండల జన సేన నాయకులు ముండ్లమూరు మండల అధ్యక్షుడు తోటరామారావు కురిచేడు మండల పార్టీ అధ్యక్షుడు మాదా శేషయ్య, తాళ్లూరు, జనసేన నాయకులు కనిగంటి వెంకటేశ్వర్లు తదితరులు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## కమీషనర్‌ను కలిసిన బిజెపి నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు మున్సిపల్ కమీషనర్ కెవి కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరి బాబు, ఉన్నం భాస్కర్ రావు,పట్టణ అధ్యక్షులు వరప్రసాద,ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, రూరల్ మండల అధ్యక్షులు చల్ల వెంకట రాజా,జిల్లా నాయకులు మట్ల ఏడుకొండలు, జగన్నాథ వైకుంతం, వి.విపాలెం అధ్యక్షులు కూచిపూడి కరుణాకర్ కమీషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మున్సిపాలిటీలోని పలు సమస్యలపై చర్చించారు.

## స్పందనకు 10 అర్జీలు



కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు పురపాలక సంఘంలో నిర్వహించిన డయల్ యువర్ కమీషనర్, స్పందన కార్యక్రమంలో 10 అర్జీలు వచ్చినట్లు కమీషనర్ కెవి కృష్ణారెడ్డి తెలిపారు. వచ్చిన వినతులను త్వరిత గతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమాన్ని పట్టణవాసులు సద్వినియోగంచేసుకోవాలన్నారు.

# మీ సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి

### - అంతేకానీ పార్టీకి దూరంగా ఉండకండి - మంత్రి ఆదిమూలపు సురేష్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగ్ గ్రామంలో సచివాలయం భవనం ప్రారంభం కు సోమవారం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు నూతన సచివాలయ భవనం ప్రారంభోత్సవం కు వస్తున్నట్లు సమాచారం అందిన ఆ భవనం కాంట్రాక్టర్, గ్రామ పార్టీ నాయకుడు దూరంగా ఉండటం మంత్రి దృష్టికి తెలిసింది దీంతో ఆ గ్రామ పార్టీ నాయకుడు పార్టీకి ఎందుకు దూరంగా ఉంటున్నాడు. విషయం ఏందో కనుక్కోమంటూ మండల వైసీపీ కన్వీనన్ను సంప్రదించగా అక్కడికి చేరుకున్న మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మధోన్ మనోహర్ మాట కూడా చెల్లలేని పరిస్థితి నెలకొంది మా సమస్య మీకు అర్థం కాదు దయచేసి మమ్మల్ని భవనం ప్రారంభోత్సవం రావని పిలవద్దు అనే మాట తప్ప వేరే మాట రావడం లేదు. దీంతో ఈ కాస్త విషయం మంత్రి ఫోన్ ద్వారా సంప్రదించారు. అయితే విజయం తలుచుకున్న మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు ఆ గ్రామంలో ఆ నాయకులు ఇంటికి వెళ్లి మీ సమస్య ఏమైనా ఉంటే నాకు చెప్పండి వీలైనంతవరకు ఆ సమస్యలను పరిష్కారం చేయుటకు మార్గం చేస్తాను అంతేగాని పార్టీకి దూరంగా ఉండకండి రండి మీరు కట్టిన భవనం ప్రారంభోత్సవం మీరే చేయాలి అంటూ ఆప్రాయంగా ఆ నాయకుడు వెంటబెట్టుకుని తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా



మంత్రివర్యులు మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చినా నన్ను సంప్రదించండి వీలైనంత వరకు ఆ సమస్యను అక్కడే పరిష్కారం అధికార చేత మీ పని చేయించే బాధ్యత నాది నన్ను నమ్మండి అంటూ నచ్చి చెప్పి మంత్రి వెంట ప్రారంభోత్సవం తీసుకు వెళ్లారు. దీంతో వారి సమస్య కొంచెం సద్దుమణిగిందని వారికి అర్థమయ్యే రీతిలో వివరించినట్టు సమాచారం మంత్రి వెంట మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, జరుగుమల్లి పంచాయతీ ఉప సర్పంచ్ డి.అనిల్ కుమార్ రెడ్డి, మాజీ కన్వీనర్ గాలి శీను, నర్సింగోలు సర్పంచ్ ఇక్కయ్య, ఎంపీటీసీ పి.భవాని, గ్రామ వైసిపి నాయకుడు పి.వేణుగోపాల్, పి.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్ స్పైర్ ప్రదర్శనకు ఎంపికైన అద్దంకి విద్యార్థిని

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి ఇన్ స్పైర్ ప్రదర్శనకు అద్దంకి శ్రీ ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎల్లాల వైష్ణవి ఎంపికైంది. గుంటూరు లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఉదయం జిల్లాస్థాయి ఇన్ స్పైర్ ప్రదర్శన నిర్వహించారు. అందులో బాపట్ల



జిల్లాకు సంబంధించిన విద్యార్థులలో నలుగురు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిలో అద్దంకి శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని ఎల్లాల వైష్ణవి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. థర్మకోల్ వ్యర్థాలను పెట్రోలు సాయంతో జిగురుగా మార్చే ప్రాజెక్టును ప్రదర్శించింది. దీనిని పైప్ లైన్ లీకులు ఇటుకలు సిమెంటు టైల్స్ అతికించేందుకు ఉపకరిస్తుందని వివరించింది. ఈ విద్యార్థితోపాటు బల్లికురవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంకొల్లు మండలం పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు వేమూరు మండలం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి ఈ నెల 17వ తేదీన చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. అద్దంకి బాలికల పాఠశాల విద్యార్థిని వైష్ణవికి మార్గ నిర్దేశికులుగా ఉపాధ్యాయురాళ్లు, సుంకర శ్రీదేవి, లక్ష్మీ వ్యవహరించారు. విద్యార్థిని వైష్ణవిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటకం శ్రీనివాసరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, అభినందించారు.

## ప్రభుత్వ భూమిలోని కర్రను తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని దూబగుంటకు చెందిన ఉన్న భూమిని దళితులకు ఇవ్వాలని,ప్రభుత్వ భూమిని ఆక్రమించి దొంగపట్టాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ ప్రాంత వాసులు కోరుతూ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అర్జీదారులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి ఆ స్థలం కోసం తాము అధికారులకు వినతులు అందజేశామని కాని ఆ ప్రభుత్వ స్థలంలోని ఆరు సెంట్లు అత్తంటి శ్రీహరి నాయుడు, ఇంటూరి శంకరయ్య అను వారు రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఏడు లక్షలకు విక్రయించారని,అదే విధంగా 115 సర్వే నెంబరు లో బీమన శంకరయ్య అనే వ్యక్తి అక్కడి ప్రభుత్వ స్థలంలో ఉన్న జామాయిల్ ను కొట్టి ట్రాక్టరు కు ఎత్తుతుండగా ఎస్సీ కాలనీకి వాసులు అడ్డుకున్నారని తెలిపారు. ఈనెల 2వ తేదిన శంకరయ్య అనే వ్యక్తి ఎమ్మార్వో ఆఫీసు నుండి లెటరు రాకుండానే కందుకూరు సిఐ ను కలిశారని సిఐ తమను పిలిపించి బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసుల అండతో ప్రభుత్వ భూమిలో ఉన్న లక్షల విలువ చేసే కర్రలు కొట్టి తీసుకెళ్ళటమే కాక ప్రభుత్వ స్థలం ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పల్నాటి చెన్నయ్య,బి. అశోక్,నత్తా నాగరాజు,టి. వేణు సీహెచ్ కరుణ్,పి. రవిచంద్రలు జగనన్నకుచెబుదాంలో వినతి అందజేశారు.

## బేబీ ప్రాప్ కిడ్స్ ఫోటోగ్రఫీ స్టూడియోను ప్రారంభించిన ప్రణీత్ రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని గుప్తాస్ మిడ్ టౌన్ ఫస్ట్ ఫ్లోర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బేబీ ప్రాప్ కిడ్స్ ఫోటోగ్రఫీ స్టూడియోను వైసీపీ



యువనేత బాలినేని ప్రణీత్ రెడ్డి ప్రారంభించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ కాకర్ల రాంబాబు నిర్మించిన కొత్త స్టూడియోను ప్రారంభించి వారికి అభినందనలు తెలిపారు. బేబీ షూట్స్‌లో కొత్త కొత్త టెక్నిక్స్ అంది పుచ్చుకొని కస్టమర్ల అభిరుచులు కనుగుణంగా ఆల్బమ్స్ తయారు ఇస్తున్న రాంబాబును అభినందించారు. ఫోటోగ్రఫీలో కొత్త ఒరవడి అందిపుచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వైసీపీ నాయకులు బొమ్మినేని మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతి ముఖ మండప నిర్మాణానికి 1,01,116 విరాళం





అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండప నిర్మాణానికి చిలకలూరి పేటకు చెందిన మచ్చా రామకృష్ణ ప్రసాద్ అపర్ణ దంపతులు 1,01,116 రూపాయల విరాళం ను సోమవారం ఉదయం ఈవో సుభద్ర కు అందజేశారు. అదేవిధంగా సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పరిధిలో భక్తుల సౌకర్యార్థం ఏటీఎం ఏర్పాటుకు అవసరమైన గది నిర్మానానికి నరసరావుపేటకు చెందిన బొడ్డుపల్లి శ్రీనివాసరావు అరుణ దంపతులు ముందుకు వచ్చారు. వారి సొంత నిధులతో నిర్మాణం చేయనున్న గదికి సుమారు రెండు లక్షల వరకు ఖర్చు కాగలదని అధికారులు అంచనాలు వేసి సంబంధిత అనుమతులను సోమవారం సాయంత్రం దాత శ్రీనివాసరావుకు అందజేశారు.

## వైవిని కలిసిన సుభాష్‌రెడ్డి



పొదిలి,మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్, రాజ్యసభ అభ్యర్థి వైవి.సుబ్బారెడ్డిని, మండల వైసీపీ జేసిఎస్, సోషల్ మీడియా కన్వీనర్ పేరం సుభాష్‌చంద్ర బోస్‌రెడ్డి కలిశారు. అమరావతిలోని వైవి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.



## ఏఐ కంపెనీకి 8 మంది సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఏఐ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సెయింట్ ఆన్స్ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు సోమవారం ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణు గోపాలరావు మాట్లాడుతూ వేటపాలెం గ్రామంలో 2001లో స్థాపించబడి ఏఐసీటీఈ, జెఎన్టియు కాకినాడ వారి శాశ్వత గుర్తింపు పొందిన అటానమస్ కళాశాలన్నారు. పిహెచ్డిలతో కూడిన అత్యుత్తమ అధ్యాపకుల బృందం, పరిశోధనలతో కూడిన ఉత్తమ సాంకేతిక విద్యను అందిస్తున్నమన్నారు. కళాశాలలో అత్యాధునిక హైఎండ్ కంప్యూటర్ల ల్యాబ్‌లు, హైస్పీడ్‌తో ఇంటర్నెట్ సౌకర్యం ఉందన్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా, సి.ఇ.జి.ఆర్ సంస్థల సర్వేలలో భారత దేశములోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రు.2.50 లక్షల నుండి రూ.4 లక్షల వరకు అభ్యర్థుల సామర్థ్యమును బట్టి వేతనము, ఇతర సౌకర్యాలు కలుగ జేస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి రమణ మూర్తి, సెయింట్ ఆన్స్ ఫార్మసి ప్రిన్సిపాల్ డా. వి.వి.నాగేశ్వరరావు, సి.యస్.ఇ విభాగాధిపతి డా.పి.హరిణి, ఇ.సి.ఇ విభాగాధిపతి డా.కె.జగదీశ్ బాబు, ఎ.ఐ.యం.ఎల్ విభాగాధిపతి డా.సి.హరికిషన్, ఐ.ఒ.టి విభాదిపతి డా.యస్.ఇంద్రనీల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## చీమకుర్తి తహశీల్‌దారుగా సురేష్ బాధ్యతలు స్వీకరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి నూతన తహశీల్‌దారుగా ఎస్.సురేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తహశీల్‌దారు కార్యాలయంలో వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లుతో తహశీల్‌దారు సురేష్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని



ఆదేశించారు. మండల పరిధిలోని బి.ఎల్.ఓ.లతో జరిగిన సమావేశంలో తహశీల్‌దారు సురేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లు విచారణ జరిపి పూర్తి చేయాలని, అలాగే పోలింగ్ కేంద్రాల పరిధిలో గల సౌకర్యాలు లేని చోట త్వరితగతిన కల్పించాలని తెలియజేశారు. తొలుత నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.సురేష్‌ను డిప్యూటీ తహశీల్‌దారు బి.సాయి శ్రీనివాస్, రిసర్వే డి.టి.సుభాని, ఆర్.ఐ.శివరామిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరెడ్డి, కొండారెడ్డి, వి.ఆర్.ఓ.లు రెవిన్యూ సిబ్బంది తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## బూదవాడలో ఎంఆర్‌పియస్ నూతన కార్యవర్గం నియామకం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఎంఆర్‌పియస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య ఆదేశాల మేరకు సోమవారం చీమకుర్తి మండలంలోని బూదవాడ గ్రామంలో ఎంఆర్‌పియస్ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి జంద్రాజుపల్లి



బాలరాజు మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిదిగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి హాజరై ప్రసంగించిన అనంతరం ప్రకాశం జిల్లా కార్యదర్శిగా జొన్నలగడ్డ నతానియేలు మాదిగ, చీమకుర్తి మండల గౌరవ సలహాదారులుగా సర్వేపల్లి ప్రభాగర్ మాదిగ, మండల కార్యదర్శులుగా జంద్రాజుపల్లి రోశయ్య మాదిగ, కోటేశ్వరరావు మాదిగ, విజయ్ మాదిగ, బత్తిన అంజయ్య, పి.చింపిరయ్యలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పియస్ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి రేణమాల మాధవ మాదిగ, మండల అధ్యక్షులు బక్క రాజు మాదిగ, టౌన్ కన్వీనర్ పాటిబండ్ల చిన్నమాదిగ, ఎంయస్‌ఎఫ్ మండల కన్వీనర్ అత్యాల చిన్న మాదిగ, సింగరాయకొండ మండల కో-కన్వీనర్ సూరపోగు మోజేష్ మాదిగ, కిషోర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇచ్చిన వాగ్దానాలను అధికారం వచ్చిన తరువాత నెరవేర్చుకుంటూ వచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అది సాధ్యపడిందని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పిలుపునిచ్చారు సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



ప్రారంభోత్సవం హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయం భవనం కావలసిన గ్రంథాలయ పుస్తకాలు సుమారు లక్ష రూపాయల వరకు తన సొంత ఖర్చుతో ఈ గ్రంథాలను అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు కావున గ్రంధాలయం భవనం గ్రామంలోని ఏర్పాటు చేయడం వల్ల ప్రతి ఒక్కరు ప్రతిరోజు గ్రంథాలయం వచ్చి గ్రంథాలయం ఉన్న పలు పాత్య పుస్తకాలు పత్రికలు చదువుకోవటం అలవాటు చేసుకోవాలన్నారు అదే మాదిరిగా ఎన్నికలు సమయం దగ్గర పడటంతో ఐదేళ్ల పరిపాలనలో ఇప్పటివరకు వైసీపీ అధికారం వచ్చిన తరువాత పేదల కోసం ఈ ప్రభుత్వం పని చేసిందని కావున అటువంటి ముఖ్యమంత్రి మళ్ళీ జగన్మోహన్ రెడ్డికే ప్రజల ఓట్లు వేసి గెలిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు మీతో పాటు ఉంటాను నీతోనే పని చేస్తాను పార్టీని గెలిపించుకుందాం చిన్నపాటి సమస్యలు ఉంటే సర్దుకుందాం. మీ సమస్య ఏమైనా ఉంటే తన దృష్టి తీసుకురావాలి వీలైనంతవరకు ఆ సమస్య పరిష్కారం చేస్తా అదేరా పడకండి నేను ఉన్నాను నా వెనుక జగనన్న ఉన్నారు. కావున మీరు పార్టీ కోసం కష్టపడి పని చేయండి పదవులు ముఖ్యం కాదు పార్టీని కాపాడుకుందాం కొండేపిని నియోజవర్గానికి వైసీపీ జెండా ఎగరవేయాలి ఇది మర్చిపోకండి అంటూ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మంత్రివర్యులు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఎంపీటీసీ బత్తిన నాగలక్ష్మి వావిలేటిపాడు సర్పంచ్ పాలేటి వెంకటరత్నం పాలేటి రవి ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి విగ్రహానికి మంత్రి ఆదిమూలపు ఘన నివాళి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల మాజీ జడ్పిటిసి మాజీ మండల కన్వీనర్ స్వర్గీయ పాడిపండ్ల జయప్రసాద్ రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు సోమవారం జరుగుమల్లి మండలంలో నర్సింగల్ గ్రామంలో సచివాలయం భవనం ప్రారంభోత్సవానికి మంత్రి రావడంతో తొలుత గ్రామంలో నడిబొడ్డున మాజీ జడ్పిటిసి మాజీ కన్వీనర్



స్వర్గీయ పాడిబండ్ల జయ ప్రసాదు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లుర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన అందరి మధ్యలో జయ ప్రసాద్ లేకపోవడం బాధాకర విషయం అన్నారు. అయితే ఈ గ్రామంలో గ్రామ రాజకీయం అతని కుమారుడు పాడిపండ్ల వేణుగోపాల్ ప్రస్తుతం గ్రామంలో రాజకీయం నడిపిస్తున్నాడు. గత పంచాయితీ ఎంపీటీసీ ఎన్నికల్లో రెండు వైసిపి పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందని మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. దీంతో పాడిపండ్ల వేణు గోపాల్ ఏదో ఒక పదవి బాధ్యతగా అప్పజెప్పాలని మంత్రి వద్దకు చేరింది దీంతో స్పందించిన మంత్రి రాజకీయం నడపడం అనుభవం ఉండాలి. ఈ అనుభవం పాడిబండ్ల వేణుగోపాలకు ఉండటం వల్ల గుర్తించి త్వరలో మంత్రివర్యులు స్వర్గీయ మాజీ జడ్పిటిసి పాడిబండ్ల జయప్రసాద్ కుమారుడికి వేణుగోపాల్‌కి పదవి ఇచ్చే ఆలోచన మంత్రి చెవిలోకి చేరింది ఏ పదవి కావాలంటూ మంత్రి ఆప్యాయతంగా చెప్పగా మీ ఇష్టం సార్ మీరు ఏదిస్తే ఆ పదని బాధ్యతగా పనిచేస్తానని కానీ పదవులు ముఖ్యం కాదని పార్టీ ముఖ్యమని మంత్రికి చెప్పారు. త్వరలో ఏ పదవి కట్టబెట్టాలో ఆలోచించి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ విగ్రహావిష్కరణలో ఎంపీటీసీపీ భవాని సర్పంచ్ ఇక్కయ్య, మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, గ్రామ వైసిపి నాయకులు పి.వేణుగోపాల్, పి.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ సిద్ధార్థ్‌ను కలిసిన రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.సిద్ధార్థ్‌ని, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్, జిల్లా వీఆర్వోల సంఘ అధ్యక్షులు వైపి రంగయ్య, ఆఫీస్ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొని స్వాగతం పలికారు.



## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

అద్దంకి, మేజర్ న్యూస్: కడప జిల్లా ప్రొద్దుటూరు నుంచి విజయవాడకు గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. సి ఐ కృష్ణయ్య అందించిన సమాచారం మేరకు ప్రొద్దుటూరు కు చెందిన ఇమాంభాష, జీవన్ కుమార్ అను ఇద్దరు వ్యక్తులు గంజాయి తరలిస్తుంటారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం విజయవాడకు గంజాయి తరలిస్తుండగా పట్టణంలోని భవాని సెంటర్ వద్ద పోలీసులు చేసే తనిఖీలలో ఇద్దరు నిందితులను గుర్తించారు. ఆ సమయంలో ఆ ఇద్దరు నిందితులు పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వెంబడించి వారిని అదుపులోకి తీసుకొని సోదా చేయగా వారి వద్ద రెండు కిలోల గంజాయి లభించింది. ఆమెకు ఆ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి అద్దంకి కోర్టుకు హాజరు పరిచినట్లు సీఐ వెల్లడించారు.

## సమ్మెను జయప్రదం చేయండి

వేటపాలెం, మేజర్‌న్యూస్: కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌టియు (న్యూ) ఆధ్వ ర్యంలో సోమవారం వేటపాలెం చిన్న బజార్ సెంటర్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పింజల భూషణం బాబు అధ్యక్షత



వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం నాయకురాలు ఎస్.లలిత కుమారి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పి రద్దు చేయట్లేదని విమర్శించారు.కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం పట్ల ఆమె ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో వార్త కోట సుబ్బారావు, ఐ.విజయ సారథి, టి.కృష్ణారెడ్డి, ప్రజా గాయకుడు షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మండలకేంద్రమైన సిఎస్ పురం ఉపవిద్యుత్ కేంద్రం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ 1950 సంవత్సరంలో అతికొద్ది మంది కార్మికులతో 1104 యూనియన్ ప్రారంభించి నేడు రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి చెంది కార్మికుల సమస్యల పరిష్కారం కోసం



నిరంతరం పనిచేస్తున్నట్లు అదేవిధంగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా యూనియన్ స్థాపించి ఎన్నో కష్టాలు ఎదుర్కొని యూనియన్ కార్మికులంతా ఐకమత్యంతో ఉండి ప్రభుత్వాల మీద పోరాటం చేసి మనహక్కులను సాధించుకుని సమస్యలను పరిష్కరిస్తూ విద్యుత్ సంస్థలలో తగిన గుర్తింపు పొంది కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 1104 మాత్రమే అని ప్రతిఒక్కరూ ఐకమత్యంతో సంఘం అభివృద్ధికి పాటుపడి మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఇ రామ్మోహనరెడ్డి, యూనియన్ నాయకులు సిహెచ్ హరికృష్ణ, ప్రసాద్, అబ్దుల్, కృష్ణ, ఖాజానాయబ్ రసూల్, రమేష్, బాబు,బాజీ, వలి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ దామచర్లను గెలిపించుకుందాం





## ఒంగోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

## 29వ డివిజన్‌లో 'నారీ కోసం నాగ సత్యలతమ్మ'



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంతో పాటు ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి సర్వనాశనం అయ్యిందని, మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తేనే గాని ప్రజాభివృద్ధి సాధ్యమని దామచర్ల సతీమణి దామచర్ల నాగ సత్యలత అన్నారు. సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 29వ డివిజన్ పరిధిలోని కొణిజేడు బస్టాండ్ వద్ద నారీ కోసం-నాగ సత్యలతమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలతో స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు, ఈ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు గుర్తించి చర్చించారు. దామచర్ల ఎమ్మెల్యేగా గెలుపు ఎంత అవసరమో మహిళలకు వివరించారు. ఐదేళ్ల వైసీపి పాలనలో అభివృద్ధి జరగపోగా, విధ్వంసకర వాతావరణ సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్‌లోని ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళల, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో కాపులకు అడుగడుగునా అన్యాయం

## ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: కొమ్మాలపాడు గ్రామానికి చెందిన దాదాపు 60కుటుంబాలు గాదె బ్రహ్మనాయుడు నేతృత్వంలో అద్దరోడ్డులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను కలిసి సంఘీభావం తెలిపారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నవ్యాంధ్రప్రదేశ్ వరకు కాపులకు ఏ ప్రభుత్వంలో జరగని అన్యాయం వైసీపీ ప్రభుత్వంలో జరిగిందన్నారు. టీడీపీ హయాంలో కాపులకు రాజకీయంగా, సామాజికంగా అన్ని విధాల గౌరవం కల్పిస్తే జగన్ రెడ్డి కాపు సంక్షేమాన్ని గాలికొదిలాడని, టీడీపీ హయాంలో కాపులకు అమలు చేసిన సంక్షేమ పథకాలు రద్దు చేయటమమే కాక కాపు కార్పోరేషన్ నిర్వీర్యం చేశారన్నారు. నవరత్నాలు అంటూ నలుగురికి అందించిన సంక్షేమ పథకాలే కాపులకు అమలు చేస్తున్నారు తప్ప.. కాపులకు అంటూ ప్రత్యేకంగా అమలు చేసిన పథకాలు శూన్యమని కాపులకు కొత్తగా ఏదైనా పథకం తీసుకురాకపోగా ఉన్న పథకాలు ఊడగొట్టాడని,జగన్‌రెడ్డి అబద్దపు మాటలు చెబుతూ అవినీతి మూటలు సర్దుకుంటూ కాపులకు మోసం చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గాదె అంజి బాబు, దుద్దేల అంజయ్య, దుద్దేల చిరుత, నూకల శ్రీనివాస రావు, దుద్దేల కొండలు, గాదె ఖాదర్ బాబు, దుద్దేల బ్రహ్మయ్య, గాదె వెంకి, తదితరులు ఉన్నారు.

# పడమటిపల్లిలో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కా పురం మండలంలో పడమటిపల్లి గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. హారతులు, పూలదండలు, శాలువాలతో 'బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ' కార్యక్రమం ఇంటింటికి తిరుగుతూ తెలుగు దేశం పార్టీ సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టిందే పేరు చంద్రబాబు నాయుడు అని ఇంటింటికి తిరిగి కార్యక్రమంను తెలుగుదేశం నాయకులు చేపట్టారు. అక్రమంగా కేసులో ఇరికించి చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముత్తుముల సమక్షంలో 25 ఎస్సి కుటుంబాలు టిడిపిలో చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, సోమవరపు ఆరోగ్యం ఆధ్వర్యంలో రాచర్ల ఎస్సి పాలెంకు చెందిన 25 ఎస్సి కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన చిట్టెం భాస్కర్, చెట్టెం సుబ్బయ్య, తలపాటి సుధాకర్, చిట్టెం పోలయ్య, చిట్టెం ప్రభాకర్, చిట్టెం కిరణ్, పుల్లయ్య, ఏసోబు, ప్రవీణ్, చిట్టెం వెంకటయ్య, చిట్టెం భాస్కర్, గుర్రం చంద్రశేఖర్, చిట్టెం చిన్న, చిట్టెం పిచ్చయ్య, చిట్టెం ఏసోబు, చిట్టెం కన్న, చిట్టెం ప్రవీణ్ కుమార్, పోలా వెంకటేశ్వర్లు, సగినాల రంగస్వామి, పందిళ్లపల్లి శివ, చిట్టెం ఏసోబు, చిట్టెం వెంకటప్ప, షేక్ చాంద్ బాషా మరియు పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, నల్లబోతుల శ్రీనివాసులు, యామా సంజయ్, దప్పిలి కాశిరెడ్డి, షేక్ తాహీర్ బాషా, తలపాటి దివాకర్, పఠాన్ సనాఉల్లాఖాన్, సొంటం కళ్యాణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి:కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: భ్రూణ హత్యలు అరికట్టడానికి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలు తీరుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించారు. జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వాణి తో కలిసి స్కానింగ్ సెంటర్ల పనితీరుపై ఆయన సుధీర్ఘంగా చర్చించారు. తల్లి గర్భంలో పిండస్త శిశు మరణాలు నిరోధించాలని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాలోని స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. లింగ నిర్ధారణ చేస్తే సంబంధిత సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్కానింగ్ తదుపరి లింగ నిర్ధారణ చట్ట రిత్యా నేరం అన్నారు. ఆయా సెంటర్ లపై కమిటీ లోని అధికారులు దాడులు నిర్వహించాలన్నారు. సెంటర్ల తనిఖీ సమయంలో స్కానింగ్ కోసం పురమాయించిన వైద్యులు, సంబంధిత దస్త్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. 69స్కానింగ్ సెంటర్ల పునరుద్ధరణ ప్రక్రియపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన తదుపరి సమగ్ర నివేదికతోనే అనుమతులు ఇవ్వాలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మరో నాలుగు స్కానింగ్ సెంటర్ల అనుమతులకు సంబంధించిన దస్త్రాలను జిల్లా కలెక్టర్, జడ్జిలు స్వయంగా నిశిత పరిశీలన చేశారు. క్షేత్రస్థాయిలో విచారిస్తున్న ఫోటోలు, సంబంధిత ధ్రువ పత్రాలు పరిశీలన నివేదిక సమర్పించిన తదుపరి అనుమతులు ఇవ్వాలన్నారు. కమిటీలోని అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే మాతృ, శిశు మరణాలు సైతం అరికట్టవచ్చన్నారు. ముఖ్యంగా కౌమార దశ బాలికలు, గర్భిణుల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య, ఆరోగ్య పరీక్షలు చేయించాలని ఐరన్ మాత్రల వాడకం పెంచాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే నవసమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అదనపు పి మహేష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్.విజయమ్మ, వైద్య విధాన పరిషత్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, డా.రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# 16న పోలీస్ పెరేడ్ మైదానంలో 'మహా సూర్య వందనం'

## 3వేల మంది విద్యార్థులతో 108పర్యాయాలు సూర్య నమస్కారాలు

## జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 16వ తేదీన ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ప్రకాశం జిల్లా పరిపాలన విభాగం ఆధ్వర్యంలో ప్రణవ సంకల్పయోగ సమితి సహకారంతో 'మహా సూర్య వందనం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 3,000మంది విద్యార్థులతో 108 పర్యాయముల సూర్య నమస్కారముల నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలియజేస్తూ దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన సోమవారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత్ టాలెంట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, లిమ్కాబుక్ ఆఫ్‌రికార్డ్స్‌లో చోటు సంపాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని తెలిపారు. సూర్యనమస్కారాల ఆవశ్యకత ను సమాజానికి తెలియచేయడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత, స్టెప్‌సి.ఈ.ఓ. ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, డిప్యూటి డి.ఈ.ఓ. అనిత రోజ్ రాణి, స్టెప్ మేనేజర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో దేశం సుభిక్షం, ముస్లింకు భద్రత

## – నగర అధ్యక్షురాలు నాగలక్ష్మీ –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపీసీసీ మైనారిటీ డిపార్ట్మెంట్ స్టేట్ జనరల్ సెక్రటరీగా కరీం బేగ్‌ను ఒంగోలు నగర అధ్యకడిగా అబ్దుల్ రావుఫ్‌ని నియమిస్తూ ఏపీసీసీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ షాలి దాదా గాంధీ నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తుర్కపల్లి నాగలక్ష్మి అభినందనలు తెలియచేస్తు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. దేశంలో మైనారిటీలకు భద్రత లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ముస్లింల భద్రతకు గౌరవ ప్రధమైన జీవితానికి భరోసా ఇస్తుందని అదే క్రమంలో ముస్లిం సామాజిక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి ఎల్లపుడు ఆదరణ ఉంటుందన్నారు. ఏపీసీసీ అధ్యక్షులు వైస్ షర్మిల రెడ్డి సరథ్యంలో భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీ పునరవైభం తిరిగి రానుందని తెలియచేశారు. రాష్ట్ర మైనారిటీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీగా నియమితులైన కరీం బేగ్‌ను ఒంగోలు నగర మైనారిటీ డిపార్ట్మెంట్ అధ్యక్షులుగా నియమితులైన అబ్దుల్ రావుఫ్‌ను అభినందించారు.

# పొగాకు బ్యారన్ దగ్ధం

జరుగుమల్లి , మేజర్‌న్యూస్: ప్రమాదవశాత్తు పొగాకు బ్యారన్ దగ్ధమైన ఘటన మండలంలోని దావగుడురు గ్రామంలో సోమవారం సాయంత్రం



చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దావగుడురు గ్రామానికి చెందిన కంచర్ల శ్రీను, నరసింహ కు చెందిన పొగాకు బ్యారన్ ప్రమాదవశాత్తు దగ్ధం అయ్యాయి. వారికి కొండపి శాసనసభ్యులు డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఘటన స్థలాన్ని పరిశీలించి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో సుమారు 5 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది ఎమ్మెల్యే స్వామికి తెలిపారు.

## రధసప్తమి మహోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే అన్నా కు ఆహ్వానం

మార్కాపురం, మేజర్ న్యూస్. మార్కాపురం ప్రజల ఇలవేల్పు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ఈ నెల 16 వతేదిన రథసప్తమిని పురస్కరించుకొని నిర్వహించే మహోత్సవ వేడుకల్లో పాల్గొనాలని గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వకర్త అన్నా రాంబాబు గారిని ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. సోమవారం మార్కాపురం జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వహకులు ఎమ్మెల్యే అన్నా ను కలిసి ఆహ్వాన పత్రిక అందచేసి ఆహ్వానించారు. ఈ సందర్బంగా నిర్వహించే పలు రకాల సాంస్కృతిక, వాహన సేవలు ఎమ్మెల్యే అన్నా కు వివరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించారు.

## అంబేద్కర్ విగ్రహంపై నేత విగ్రహం పెట్టడం సరికాదు

చీరాల, మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత బారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంపై రాజకీయ నాయకుడి విగ్రహం పెట్టడం సరికాదు అని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహిస్తూ షేక్ జిలాని



అంబేద్కర్ విగ్రహంపై రాజకీయ నాయకుడి విగ్రహం పెట్టడాన్ని ఖండించారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ ప్రపంచ మేధావులతో ఒక్కరైన బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహంపై మాజి ముఖ్యమంత్రి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటువంటి ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాడు. ఈకార్యక్రమంలోషేక్‌నజీర్, షేక్‌నబీ,షేక్ సుభాని, షేక్ అబ్దుల్‌ఖాధర్, షేక్ ఇబ్రహీం, యోహోను తదితర దళిత బహుజన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన డాక్టర్ ఏలూరి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎస్‌ఆర్సి లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సోమవారం ఉదయం ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురుందేశ్వరి సమక్షంలో బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. డాక్టర్ ఏలూరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పురిందేశ్వరి ఆయన మెడలో పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పురిందేశ్వరి మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల నుండి అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చిన ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి లాంటి యువకులు బిజెపి పార్టీలోకి చేరడం హర్షనీయమని అన్నారు. పార్టీ లోకి చేరిన డాక్టర్ ఏలూరికి సముచితమైన స్థానాన్ని కల్పించి ఆయన సేవలను వినియోగించుకుంటామని అన్నారు. ప్రజా సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండడమే కాకుండా, మంచి వక్తగా పేరు తెచ్చుకున్న డాక్టర్ ఏలూరి గ్రామస్థాయిలో పార్టీ పురోభివృద్ధికి శాయు శక్తుల కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా ఆయనకు సూచించారు. మోడీ నాయకత్వం పట్ల దేశ ప్రజలు సంపూర్ణమైన విశ్వాసంతో ఉన్నారని అన్నారు. మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీలకు, వర్గాలకు రహితంగా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపిలోకి వలస వస్తున్నారని, ఇలాంటి సంఘటనలు దేశానికి శుభ పరిణామమని ఆమె అన్నారు.

మోడీ అధికారులకు వచ్చిన తర్వాత దేశంలో పరిపాలనలో అనేక నూతన సంస్కరణలు తీసుకొచ్చి అంతర్జాతీయంగా భారత్ కు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొని రావడం జరిగిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురిందదేశ్వరి అన్నారు.

**బిజెపిలోకి చేరడం అదృష్టంగా భావిస్తున్నా - డాక్టర్ ఏలూరి**



అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీలోకి చేరడం నా అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు. తాను విద్యార్థి దశలో ఎబివిపి ఉద్యమంలో కీలకంగా పనిచేశానని అయన గుర్తు చేసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్ అభివృద్ధి వైపు వేగంగా పయనిస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్థాయిలో పర్యటించి ప్రజలకు వివరించడంతో పాటు, పార్టీ పురోభివృద్ధి కోసం క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తానని అన్నారు. భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించి సభ్యత్వం కల్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరికి అలాగే సహకరించిన పార్టీ రాష్ట్ర నాయకులు లంక దినకర్, మాధవన్, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు శివారెడ్డి తదితరులకు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీఐఐసి చైర్మన్ గా జంకె వెంకటరెడ్డి నియామకం

మార్కాపురం,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపిఐఐసి)చైర్మన్ గా జంకె వెంకట రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నేడు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన వైసిపి పార్టీకి జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. అలాగే 1994 లో ఇండిపెండెంట్ అభ్యర్థి గా,2014 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి తరుపున పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే గా వున్న ఈయనకు ఆ ఎన్నికల్లో టిక్కెట్ దక్కలేదు. 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి వైసిపి ఎమ్మెల్యే టిక్కెట్ కెపి నాగార్జున రెడ్డికి ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ సారి 2024 ఎన్నికల్లో నైనా ఎమ్మెల్యే టిక్కెట్ తనకే దక్కుతుందని భావించిన జంకె భావించారు. అయితే



అనూహ్యంగా టిక్కెట్ గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కు రావడంతో జంకె అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వలేక పోయిన వైసిపి అధిష్ఠానం జంకె ను సంతృప్తి పరచేందుకు కీలకమైన కార్పొరేషన్ పదవి ఇచ్చినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

## పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన పథకం ఎంతో మేలుచేస్తుంది

చీరాల, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రూపొందించిన పీఎం విశ్వ కర్మ కౌశల్ యోజన పథకం అర్హులకు ఎంతో మేలు చేస్తుందని టైలర్ ప్రతినిధి నక్క శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపాలెం, చీరాల నగర్ పంచాయితీ పరిధిలో పీఎం విశ్వ కర్మ యోజన పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నాసిక శివాజి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాసిక శివాజి మాట్లాడుతూ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్‌ను కరపత్రాలను గ్రామ ప్రజలకు అంద జేశారు.

# రథసప్తమి కరపత్రాలు ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ ప్రసన్న చెన్నకేశవ దేవస్థాన కళ్యాణ మండపంలో ఈరోజు నెల 16వ తేదీన రథసప్తమి సందర్భంగా జరుగు రథసప్తమి కార్యక్రమ వివరాల కరపత్రికను దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు, కార్యనిర్వహణాధికారి డి. రజనికుమారి, సభ్యులు కుర్రప్రసాద్ బాబులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు, కార్యనిర్వహణాధికారి డి. రజనికుమారి ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, పుచ్చకాయల గోవర్ధనరెడ్డి,కరేటి కిరణ్ బాబు, ఈమని మదన్ మోహన్ సూపర్ బజార్ డైరెక్టర్ వల్లెపు మురళి దేవస్థాన అర్చక స్వాములురమనాధాచార్యులు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం వారు మాట్లాడుతూ 16వ తేదీన శుక్రవారం ఉదయం గం. 6. 30. నిల నుండి శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారు సప్త వాహనాలపై నగరోత్సవం జరుగుతుందని తెలిపారు. ఒంగోలు చరిత్రలో 70 సంవత్సరల తరువాత శ్రీ స్వామి వారు రథము పై భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ రథమును 16 న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు వారి



స్వంత నిధులతో తయారు చేయించి దేవస్థానమునకు బహుకరించెదరు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి, మాగుంట రాఘవరెడ్డి తదితరులు పాల్గొందురు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

# షుగర్ వ్యాధిగ్రస్తులు ఖర్జూరపండ్లను తినొచ్చా?

డయాబెటిస్.. ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అతి భయంకరమైన దీర్ఘకాలిక వ్యాధిగా మారింది. 10 మందిలో ఆరుగురు డయాబెటిస్ బాధితులే దేశంలో ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలో ఉన్న సగం కంటే ఎక్కువ జనాభా మధుమేహ వ్యాధితో బాధపడుతున్న పరిస్థితి ప్రస్తుతం ఉంది. శరీరంలో చక్కెర స్థాయిలు పెరగడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రమాదకరంగా, ప్రాణాంతకంగా పరిణమిస్తుంది.

డయాబెటిస్ ఉన్నవారికి శరీరంలో చక్కెర స్థాయిలు పెరిగినా, తగ్గినా అది ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా ఆహారం పైన ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. అయితే ఆహారం విషయంలో ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకోవాలి. తినాల్సినవి, తినకూడనివి తెలుసుకుని అందుకు తగినట్టుగా డైట్ మార్చుకోవాలి.

మధుమేహ వ్యాధిగ్రస్తులు ఏవైనా పండ్లు తినాలి అనుకుంటే తినొచ్చా ..



తినకూడదా... అని తెగ ఆలోచిస్తూ ఉంటారు. ఇక బాగా తీపిగా ఉన్న పండ్లు తింటే షుగర్ పెరుగుతుంది అన్న భ్రమలో ఉంటారు. ఇక అలాంటి పండ్లలో ఖర్జూరాలు ఒకటి. అయితే షుగర్ బాధితులు ఖర్జూర పండ్లను తినొచ్చా? లేదా? అన్నది తెలీక చాలా మంది ఖర్జూరాలకు దూరంగా ఉంటారు. ఇక్కడ మనం ఖర్జూరాలు తినొచ్చా? డయాబెటిస్ పేషెంట్లు తింటే రోజుకు ఎన్ని పండ్లు తినొచ్చు? ఎక్కువ తింటే ఏమవుతుంది అనేది తెలుసుకుందాం . ఖర్జూరాలతో బోలెడు హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఖర్జూరాల్లో డైటరీ ఫైబర్ తో పాటు, విటమిన్ ఏ, విటమిన్ బీ, విటమిన్ బీ6, మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్ కె, కాపర్, నియాసిన్, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

అయితే ఇవి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ డయాబెటిస్ బాధితులు ఖర్జూరాలను రోజుకు రెండు మాత్రమే తినాలి. మితంగా తింటే పర్లేదు కానీ బాగా ఎక్కువగా తినకూడదు. ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ, వాటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ రోగులకు ఎలాంటి సమస్యని కలిగించదు. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటే, రక్తంలో చక్కెరలో ఆకస్మిక పెరుగుదల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఖర్జూరాలు కాస్త లిమిట్ లో తినొచ్చు. అలా కాకుండా ఎక్కువ తింటే షుగర్ పెరుగుతుంది. ఇంకా అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ఖర్జూరాలు తినటం వలన డయాబెటిస్ కంట్రో లో ఉండటమే కాకుండా బరువు తగ్గుతారు. అధిక రక్తపోటు తగ్గుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సంబంధిత సమస్యల నుండి కూడా ఉపశమనం లభిస్తుంది.

## లూథరన్ చర్చి నిర్మాణంకు శంకుస్థాపన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కర్లపాలెం లోని బొద్దుకూరివారిపాలెంలో నూతనంగా నిర్మిచనున్న లూథరన్ చర్చ్ నిర్మాణంకు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి శంకుస్థాపన చేశారు.అనంతరం ప్రార్ధనలో పాల్గొన్నారు. శాసనసభ్యులు కోన రఘుపతిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు మందపాటి పరమానందకుమార్ ,బానుప్రకాష్ ,సంతోష్ ,సంఘ సేవకులు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పల్లికోన రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసు కుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో రేపల్లె నుండి తెనాలి వైపు వెళుతున్న రైలులో నుంచి ప్రమాదవశాత్తు క్రింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.మృతుని ఒంటిపై తెలుపు రంగు,ఎర్రచారలు కలిగిన చొక్కా ధరించి ఉన్నట్లు తెలియ వచ్చింది.మృతునికి సుమారు 60 ఏళ్ళ వయసు ఉండవచ్చు.మృతదేహాన్ని తెనాలి జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ కిషోర్ కుమార్ తెనాలి రైల్వే వైద్యశాలకు తరలించినట్లు సమాచారం.

## తహసిల్దార్ సిద్దార్ధ్‌ని కలిసిన వీఆర్ఏలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం తాసిల్దార్‌గా బదిలీపై వచ్చిన గుమ్మడి సిద్ధార్ధని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన వీఆర్ఏలు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వీఆర్ఏల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఓట్స్ ఆంజనేయులు, మండల నాయకులు సిహెచ్ శ్రీనివాసులు, షేక్ కాజా దుగ్గిపోగు విక్టర్ ఇమాంబి రంగస్వామి, తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులు ర్యాంక్‌ల ప్రభంజనం



దర్శి, మేజర్‌న్యూస్: పొదిలి రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కాట్ లెవల్ 2లో అల్ ఇండియా ర్యాంక్‌లు సాధించారు. ముగ్గురుకి క్యాష్ ప్రైజ్, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్‌ను అందచేశారు. 11 మందికి మెడల్, మెరిట్ సర్టిఫికెట్, 9మందికి మెరిట్ సర్టిఫికెట్, క్యాష్‌ప్రైజ్ వచ్చినట్లు ప్రిన్సిపాల్‌తెలిపారు. ర్యాంక్‌లను సాధించినవిద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# పారిశ్రామిక రంగంగా బాపట్ల జిల్లా అభివృద్ధి చెందాలి: కలెక్టర్



బాపట్ల,మేజర్‌న్యూస్: పారిశ్రామిక రంగంగా బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులంతా తమ వంతుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను అధికంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో తాజాగా స్థాపించిన 313 పరిశ్రమలకు రూ.11.08 కోట్లు రాయితీ నగదును జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న లబ్ధిదారులంతా తమ ఉత్పత్తులను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. బాపట్ల జిల్లాను పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాలో ఉత్ప త్తులు పెరిగితే ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఆ దిశగా అధికా రులు పనిచేయాలన్నారు. నూతనంగా 329 దర ఖాస్తులు సింగిల్ డెస్క్ విధానంలో దరఖాస్తులు చేసు కోగా 306 దరఖాస్తులను సకాలంలో పరిష్కరించండి.

# డెయిరీ ఫామ్‌ను సందర్శించిన పేస్ విద్యార్థులు




టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ 5వ రోజులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు మల్లవరపు పాడు గ్రామంలోని డెయిరీ పరిశ్రమను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 100మందికి పైగా విద్యార్థినీ విద్యార్థినీలు, అధ్యాపక బృందంలో మల్లవరప్పాడులోని పశుశాలను సందర్శించి వాటి నిర్వహణ, పెంపకాన్ని, పశువుల మేత మొదలైన విషయాలపై అవగాహన, ప్రత్యేక సందర్శనను చేయడం జరిగింది. నాణ్యమైన పాల దిగుబడులను ఇచ్చే పశు జాతులను గురించి వాటి ఎంపిక మొదలైన విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ యం.శ్రీధర్, ప్రిన్సిపాల్ జివికె మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, ఏఓయం రమణబాబు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.యం. మల్లిఖార్జున రావు, బి.సురేష్‌బాబు, ఎన్‌సిసి లెఫ్టినెంట్ పృధ్వీ కృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా ఇమ్యూనిటీ హెల్త్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు.కర్లపాలెం మండలం పాతనందయపాలెంలోని శ్రీ భార్గవి హైస్కూల్ లో సోమవారం ఆయన నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులందరి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎన్ కోటయ్య, పాఠశాల సెక్రెటేరియట్ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఏఎన్ఎంలు లావణ్య, శాంతి ప్రియ, ఉపాధ్యాయులు సరిత, సునీత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దింటమ్మ తల్లికి వార్షికోత్సవ పూజలు





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పాల కేంద్రం వద్ద పెద్దింటమ్మ తల్లి 7 వ వార్షికోత్సవం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ,ప్రసాదం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్లపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ ,మాజీ సర్పంచ్ బి.శ్రీనివాసరావు, పెనుమెత్స బాపిరాజు, పార్వతమ్మ ,కమలకుమారి ,జిడుగు శ్రీనివాసరావు ,మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 3వ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో శ్రీసరస్వతి విద్యార్థుల జయకేతనం









ఒంగోలు, మేజర్‌న్యూస్: నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన 3వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి డిగ్రీ కాలేజ్ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు కాలేజ్ ఛైర్మెన్ రమణారెడ్డి తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. బికాం గ్రూప్‌లో కంచర్ల హిమబిందు 595 మార్కులతో ప్రథమ స్థానం, కొడవటికంటి రూత్ లీనా 583మార్కులతో ద్వితీయ స్థానం ఏడుబాటి శైలజ 531 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. బిసిఎ గ్రూపులో ఈర్ల సునీత 689 మార్కులతో ప్రథమ స్థానం, కొల్లి లక్ష్మి పూజిత 648 మార్కులతో ద్వితీయ స్థానం, కుంచాల రమ్య 644 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. ఎంబీసీ గ్రూపులో మంచికలపాటి కీర్తి అగ్నేస్ 647 మార్కులతో తృతీయ స్థానం, కట్టా గాయత్రి 651మార్కులతో ద్వితీయ స్థానం, పసుమర్తి వినయ జాస్మిన్ 670 మార్కులతో ప్రథమ స్థానం సాధించారు. ఎమ్మెస్సీ గ్రూపులో భూమిరెడ్డి మణి 645 మార్కులతో ప్రథమ స్థానం, కైపు నాగమణి 583 మార్కులతో ద్వితీయ స్థానం, మెట్లా మధుశ్రీ 578మార్కులతో తృతీయ స్థానం సాధించారు. యంపిసియస్ గ్రూపులో భోగ నాగేశ్వర 604 మార్కులతో ప్రథమ స్థానం, పిట్టు కుసుమ 589 మార్కులతో ద్వితీయ స్థానం కాకర్లముడి కావ్య 542 తృతీయ స్థానం సాధించారు. బిబిఎ గ్రూపులో దావులురి శేఖర్ 514 మార్కులతో ప్రథమ స్థానం, కాసాల మౌనిక 497 మార్కులతో ద్వితీయ స్థానం కోడూరి సుబ్రమణ్యం 445 తృతీయ స్థానం సాధించారు. బిసిఎ గ్రూపులో 95శాతం బికాంలో 94శాతం, యంయస్‌సిఎస్ గ్రూపులో 92శాతం, యంపియస్‌ఎస్ గ్రూపులో 93శాతం ఉత్తీర్ణత బిబిఎ గ్రూపులో 95శాతం సాధించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్స్ గణేష్ రెడ్డి, గంగా శంకర్ రెడ్డి, ఇసిఓ ఎన్.వెంకట సురేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

**ఎకెయు 1వ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో శ్రీ సరస్వతి బిబిఎ విద్యార్థికి యూనివర్సిటీ ర్యాంకు**

ఆంధ్రకేసరి యూనివర్సిటీ విడుదల చేసిన 1వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి (ఎస్ఎస్ఎన్) డిగ్రీ కాలేజ్ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు కాలేజ్ ఛైర్మెన్ రమణారెడ్డి తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. బిబిఎ గ్రూప్‌లో దేపూరి చంద్ర మాధవ 7.77 పాయింట్స్‌తో యూనివర్శిటీ మొదటి స్థానంలో నిలిచాడు. తమ్మినేని ప్రమోద్ 7.42 పాయింట్స్‌తో రెండవ స్థానం షేక్ నాయబ్ రసూల్ 6.15తో తృతీయ స్థానం సాధించారు. బిసిఎ గ్రూప్‌లో సెట్టిపల్లి సాయి శ్రుతి 8.25 ప్రథమ స్థానం, శంకే రుషిత 7.78 రెండవ స్థానం, తోట సౌమ్య 7.72 మూడవ స్థానం సాధించారు. బిఎస్సీ హానర్స్‌లో కంచర్లపల్లి దేవక నందన్ 8.72 ప్రథమ స్థానం, నంగనం సౌజన్య 7.71 రెండవ స్థానం, కసుకుర్తి నవ్యశ్రీ 7.42 మూడవ స్థానం సాధించారు. బికాం హానర్స్‌లో పెనుమాల నవ్య 7.58 ప్రథమ స్థానం, అద్దేపల్లి అఖిల 7.08 రెండవ స్థానం, శేషం ఇందు 7.03 మూడవ స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ గణేష్ రెడ్డి, గంగా శంకర్ రెడ్డి, సిఇఓ ఎన్‌వి సురేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.